ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్డీవో నాగప్రసన్న లక్ష్మి

మడకశిర,జూలై24.అక్షరటైమ్స్: మడకశిర పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజును మడకశిర రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) నాగప్రసన్న లక్ష్మి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మడకశిర నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న పరిపాలనా సేవలు, రెవెన్యూ శాఖకు సంబంధించిన వివిధ అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు తెలిసింది.నియోజకవర్గంలో తాగునీటి సరఫరా, రెవెన్యూ సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రజలకు సేవలు మరింత సమర్థవంతంగా అందించే చర్యలు, వివిధ శాఖల మధ్య సమన్వయం వంటి అంశాలపై ఇరువురు అభిప్రాయాలు పంచుకున్నారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వ కార్యక్రమాలను పారదర్శకంగా అమలు చేయాలని ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు సూచించినట్లు సమాచారం.అలాగే, ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజాప్రతినిధులు--అధికారులు సమన్వయంతో పనిచేస్తే అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తవుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నట్లు తెలిసింది. ఆర్డీవో నాగప్రసన్న లక్ష్మి కూడా ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తామని ఎమ్మెల్యేకు వివరించారు.ఈ మర్యాదపూర్వక భేటీ మడకశిర నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారానికి మరింత సమన్వయంతో ముందుకు సాగేందుకు ఉపయోగపడుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
అనంతపురము జిల్లా/శ్రీ సత్యసాయి జిల్లా

పిల్లలపై ఒత్తిడి వద్దు మనోధైర్యం నింపండి

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

వజ్రకరూరులో మెగా పేరెంట్స్ మీట్‌లో మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ/వజ్రకరూరు,జూలై24.అక్షరటైమ్స్:- పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని, వారిపై అధిక ఒత్తిడి తీసుకురాకుండా మనోధైర్యాన్ని నింపాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సూచించారు. వజ్రకరూరు మండల కేంద్రంలోని కేవీ జిల్లా పరిషత్ పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్స్ మీట్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ... జీవితంలో ప్రతి ఒక్కరికీ తొలి గురువు తల్లేనని, తన జీవితానికీ మొదటి గురువు తన తల్లేనని మంత్రి పేర్కొన్నారు. ఇంటిని నడిపిస్తూ కుటుంబాన్ని ముందుకు తీసుకెళ్లే ప్రతి తల్లి తనకు ఆదర్శమని అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం 'తల్లికి వందనం' పథకం ద్వారా ఆర్థిక సాయం అందించిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు ఏమాత్రం తీసిపోకుండా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ విద్యా వ్యవస్థ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతిరోజూ సమీక్షలు నిర్వహిస్తున్నారని చెప్పారు. గతంతో పోలిస్తే సర్వేపల్లి విద్యా కిట్లను మరింత నాణ్యతతో విద్యార్థులకు అందిస్తున్నామని వివరించారు. ఉరవకొండ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి తెలిపారు. అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు సుమారు రూ.7 కోట్లతో కొత్త భవనాలు నిర్మిస్తున్నామని, హంద్రీ-నీవా ప్రాజెక్టులో 6 నుంచి 12 పంపులు పనిచేసేలా చర్యలు చేపట్టామని వెల్లడించారు. మరో రూ.300 కోట్లతో ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీరు అందించే కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. పరిశ్రమలు ఏర్పడితేనే రాష్ట్రానికి అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని ఆరోపించిన మంత్రి, ప్రస్తుతం గత పాలకులు చేసిన అప్పులకు వడ్డీలు చెల్లించాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. అయినప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో కూటమి ప్రభుత్వం వెనుకడుగు వేయదని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో ఉరవకొండను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తామని హామీ ఇచ్చారు. పిల్లల అభివృద్ధి కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం సమిష్టిగా కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉరవకొండ మార్కెట్ యార్డు చైర్మన్ విజయభాస్కర్, ఏపీసిఎస్ చైర్మన్ వలి, మోడల్ స్కూల్ చైర్మన్ హృదయతిల్లా, గుంతకల్ ఆర్డీవో ఆర్బీఎస్కె శ్రీనివాస్, ఏస్ఎస్ఏ ఏపిసి శైలజ, డిఎస్పి శ్రీనివాసులు, తహసీల్దార్ జయశ్రీ, ఎంపిడిఓ శివనాగజ్యోతి, ఎంఈఓలు ఎర్రిస్వామి, తిమ్మప్ప, పాఠశాల హెడ్ మాస్టర్ స్వర్ణలత, మండల సమాఖ్య అధ్యక్షురాలు అనిత, అయా శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీవిద్యార్థులు, తల్లిదండ్రులు, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి నారా లోకేష్ మార్క్ అంటే ఇలా ఉంటుంది

మెగా పీటీఎం కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత

ఆత్మకూరు జడ్పీ స్కూల్లో ఆహ్లాదకర వాతావరణంలో కార్యక్రమం

పిల్లలు, తల్లిదండ్రులతో కలిసి సరదాగా గడిపిన ఎమ్మెల్యే సునీత

39,749 మందికి రూ.51.67కోట్లు తల్లికి వందనం ద్వారా అందించాం

పైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దామన్న సునీత

అనంతపురం,జూలై24.అక్షరటైమ్స్: ఏ ప్రభుత్వ పాఠశాలలో చూసినా మెరుగైన సౌకర్యాలు, మంచి మార్కులతో రాణిస్తున్న విద్యార్థులు కనిపిస్తున్నారని.. ఇది విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మార్క్ అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఆత్మకూరులోని జడ్పీ హైస్కూల్లో జరిగిన మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఆత్మకూరులో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో కలిసి ఆమె ర్యాలీగా పాఠశాల ప్రాంగణానికి చేరుకున్నారు. పాఠశాలలో విద్యార్థులు స్వాగతం సుస్వాగతం గీతాలాపనతో స్వాగతం పలికారు. అనంతరం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులతో సెల్ఫీ ప్రేమ్ లో సెల్ఫీలు తీసుకున్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ మీ పిల్లలు ఎలా చదువుతున్నారో తెలుసుకున్నారా.. పాఠశాలలో సౌకర్యాలు ఎలా ఉన్నాయి, ఉపాధ్యాయులు ఎలా పని చేస్తున్నారు, భోజనం బాగుందా, తల్లికి వందనం పథకం అందిందా వంటి అంశాల గురించి తెలుసుకున్నారు. తల్లిదండ్రుల నుంచి మంచి స్పందన కనిపించింది. ఆ తర్వాత విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి ఆటల పోటీల్లో పాల్గొన్నారు. అందంగా ముగ్గులు వేసిన మహిళలను అభినందించారు. ఆ తర్వాత విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలిసి భోజనం చేశారు. పాఠశాల అభివృద్ధి కోసం ఎన్.ఆర్.ఐ పాటిబండ్ల ప్రభాకర్ 1లక్ష రూపాయలు పాఠశాలకు విరాళం అందించారు. పి.సిద్దారాంపురం గ్రామానికి చెందిన గుంటూరు రామాంజనేయులు ఆత్మకూరు స్కూల్ లో 1977 - 1978సం లో చదివగా.. గత డిసెంబర్ లో గుండెపోటుతో మరణించారు. అయన కుమారులు గుంటూరు మంజునాథ్, పవన్ కళ్యాణ్ లు 50వేల రూపాయలు ఎమ్మెల్యే పరిటాల సునీత చేతుల మీదుగా విరాళం అందించారు. ఎమ్మెల్యే పరిటాల సునీత కూడా తన మరిది రామాంజనేయులు పేరుపై 50వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ.. 1950 సంవత్సరంలో ఇక్కడ ఒక పూరి గుడిసెలో పాఠశాల ప్రారంభమైందన్నారు. ఇసుకలో అక్షరాలు రాసి చదువు నేర్చుకున్నారన్నారు. అక్కడి నుంచి ముగ్గురు దాతలు ముందుకొచ్చి 4.50 ఎకరాల స్థలాన్ని అందించగా.. గ్రామస్థుల శ్రమ దానంతో పాఠశాల ఏర్పడిందన్నారు. ఇక్కడ చదువుకున్న ఎంతోమంది డాక్టర్లు, ఇంజనీర్లు వివిధ స్థాయిలలో ఉన్నారని గుర్తు చేశారు. అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు బాగా చదుకోవాలని చూశారు. విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ వచ్చిన తర్వాత ఎన్నో మార్పులు వచ్చాయన్నారు. గతంలో జగన్ రెడ్డి పుస్తకాలు, పిల్లలకు ఇచ్చే వాటిపై కూడా తన ఫోటోలు వేసుకున్నారన్నారు. పాఠశాలల్లో రాజకీయాలు ఉండకూడదని.. మంత్రి నారా లోకేష్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఫోటోలతో విద్యా కానుక కిట్లు అందజేశారన్నారు. గతంలో ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా అందరికీ తల్లికి వందనం ఇస్తానని చెప్పి మోసం చేశారన్నారు. ఇప్పుడు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా అందరికీ తల్లికి వందనం అందిస్తున్నారన్నారు. రాష్ట్రంలో మొదటి ఏడాది కన్నా ఎక్కువగా 67లక్షల 47వేల 190మంది విద్యార్థులకు 10వేల 121 కోట్లు తల్లికి వందనం అందజేశారన్నారు. రాప్తాడు నియోజకవర్గంలోనే 39వేల749 మందికి రూ.51.67కోట్లు తల్లికి వందనం ద్వారా అందించారన్నారు. ఆత్మకూరులో మల్లికార్జున అనే వ్యక్తి ఇంట్లోనే ముగ్గురు పిల్లలకు 39వేలు అందగా.. పి.కొత్తపల్లి ముత్యాలప్ప ఇంట్లో ఐదు మంది పిల్లలు ఉండగా 65వేలు అందించారన్నారు. మెగా పేరెంట్స్ మీటింగ్ ద్వారా తమ పిల్లలు ఏ విధంగా చదువుతున్నారని తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వం అందించే అనేక సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని, క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

సమిష్టి కృషితో మెరుగైన విద్యా ఫలితాలు

విద్యావేత్త గొర్తి వెంకట్ ప్రశంస

అనంతపురం,జూలై24.అక్షరటైమ్స్:- ఆంధ్రప్రదేశ్ లోని పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో మరింత మెరుగైన ఫలితాల సాధన కోసమే మెగా పేరెంట్ టీచర్ మీట్ 4.0 కార్యక్రమం ఘనంగా నిర్వహించినట్లు ప్రముఖ విద్యావేత్త, రాయలసీమ ప్రజాసమాఖ్య అధ్యక్షులు, కక్కలపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొర్తి వెంకటస్వామి అన్నారు. శుక్రవారం కక్కలపల్లిలో జరిగిన సభకు ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఎయిడెడ్, ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నిర్వహించడం అభినందనీయమన్నారు. పాఠశాల విద్యా శాఖ తన రాష్ట్రవ్యాప్త పేరెంట్-టీచర్ ఎంగేజ్‌మెంట్ ప్రోగ్రామ్ యొక్క నాలుగో ఎడిషన్, మెగా పేటీఎం 4.0 కార్యక్రమం మెరుగైన సంసిద్ధత, భాగస్వామ్యాన్ని పెంచడానికి ఎంతగానో దోహదపడుతుందని గొర్తి వెంకట్ అన్నారు. ఈ కార్యక్రమం అందరినీ కలుపుకొని, ప్రభావవంతంగా, విద్యా హక్కు చట్టం, 2009, జాతీయ విద్యా విధానం, 2020కి అనుగుణంగా ఉండేలా రూపొందించారన్నారు. సమగ్ర విద్యార్థుల అభివృద్ధి కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలల మధ్య సహకారాన్ని బలోపేతం చేయడం ఈ చొరవ లక్ష్యమన్నారు. డిసెంబర్ 7, 2024న జరిగిన మొదటి మెగా పేటీఎం విజయవంతం అయిన తర్వాత, రాష్ట్రం ఈ చొరవను మరింత విస్తృతం చేయడం శుభ పరిణామమన్నారు. విద్యార్థుల విద్య, సామాజికవృద్ధిని వివరించే హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను ఉపాధ్యాయులు పంపిణీ చేశారని చెప్పారు. ప్రధానోపాధ్యాయుల నేతృత్వంలో జరిగే బహిరంగ సమావేశాలు పాఠశాల పనితీరు, మౌలిక సదుపాయాలు, అభివృద్ధి లక్ష్యాలను చర్చించాయన్నారు. అదనపు కార్యకలాపాలలో సరదా ఆటలు, కుటుంబ ఫోటోబూత్‌లు, గ్రీన్ పాస్‌పోర్ట్ కార్యక్రమం కింద "ఏక్ పెడ్ మా కే నామ్" (తల్లి పేరు మీద ఒక చెట్టు నాటండి) ప్రచారం హర్షణీయమన్నారు. సానుకూల పేరెంటింగ్, మానసిక ఆరోగ్యం, మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన, పిల్లల అభివృద్ధి వర్క్‌షాప్‌లపై సెషన్‌లు కూడా నిర్వహించడం సత్ఫలితాలనిస్తుందన్నారు. విద్యార్థులు లీప్ యాప్ ద్వారా మొక్కల పంపిణీ కోసం నమోదు చేసుకోవచ్చని గొర్తి వెంకటస్వామి వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జి.కృష్ణయ్య, మాజీ సర్పంచ్ శంకర్, జి.బయప్ప, పాఠశాల యాజమాన్య కమిటీ అధ్యక్షురాలు టి.అనిలా, ఎంపీటీసీ ఓబులేసు, డీలర్ శివానంద, గ్రామ పెద్ద బి.నరసింహులు, స్వర్ణ సచివాలయ సిబ్బంది మహేష్, తనూజ, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, పూర్వ విద్యార్థులు జి.దిలీప్ కుమార్, సుధాకర్, దాతలు బయప్ప, నారాయణస్వామి, టీచర్స్ వి.అలివేలమ్మ, బి.నాగరత్నమ్మ, వై.సుశీల, పి.లలిత, తల్లులు మారక్క, తిమ్మమ్మ, రేష్మ, లక్ష్మీదేవి, ఆదిలక్ష్మి, నారాయణమ్మ, గౌరీ, జయమ్మ, లోకేశ్వరి, మహేష్, తల్లిదండ్రులు, విద్యార్థులు స్థానికులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులు అధ్యాపకుల ఆత్మీయ సమావేశం: ఎంపీడీవో ప్రభాకర్

పామిడి,జూలై24.అక్షరటైమ్స్:- స్థానిక పామిడి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన తల్లిదండ్రులు అధ్యాపకుల ఆత్మీయ సమావేసం అత్యంత వైభవంగా నిర్వహించారు.. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులు, అధ్యాపకుల పాత్ర అత్యంత కీలకమైనదన్నారు. పిల్లల విద్యా ప్రగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, వారి ప్రతిభను వెలికితీయడానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఆధునిక మౌలిక వసతులు, సాంకేతిక బోధన, సదూపాయాలు అందుబాటులోకి తీసుకొస్తున్న ప్రభుత్వం లక్ష్యం ప్రతి విద్యార్థిని ఉన్నత స్థాయికి చేర్చడమేనని పేర్కొన్నారు. ఈ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.మెగా పేరెంట్--టీచర్ మీటింగ్‌లు విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపరచడమే కాకుండా,తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల మధ్య మరింత సత్సంబంధాలను పెంపొందించే వేదికలుగా నిలుస్తాయని తెలిపారు. పిల్లల చదువుపై ప్రతి తల్లిదండ్రి ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థులను బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం చేపడుతున్న ప్రతి కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని విద్యతోనే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకర్, మండల విద్యాశాఖ అధికారి జయ నాయక్,ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

క్రీడా రత్నాలకు ఘన సన్మానం

ప్రోత్సాహమే విజేతలకు నిజమైన ఊపిరి

బుక్కరాయసముద్రం,జూలై24.అక్షరటైమ్స్:- సిద్ధరాంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహించిన మెగా పీటీమ్ 4.0'తల్లిదండ్రుల సమావేశం సందర్భంగా రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడా పోటీలలో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థి క్రీడాకారులకు ఘన సన్మానం చేశారు.సన్మానించిన హెచ్.ఎమ్.నీరజ్ ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు మరియు గ్రామ పెద్దలు కలిసి క్రీడాకారులను సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో క్రీడాకారులు తమ సర్టిఫికెట్లు, పతకాలు, ట్రోఫీలతో పాల్గొని అందరి ప్రశంసలు అందుకున్నారు. హెచ్.ఎమ్. నీరజ్ మాట్లాడుతూ "ఇలాంటి సన్మానాలు విద్యార్థుల్లో మరింత ఆత్మవిశ్వాసాన్ని, పట్టుదలను పెంపొందిస్తాయి. తోటి విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తాయి. పాఠశాలకు, గ్రామానికి గర్వకారణంగా నిలిచిన విద్యార్థులను అందరం అభినందించాలి" అని అన్నారు.విజయం సాధించిన క్రీడాకారులకు, వారిని తీర్చిదిద్దిన ఫిజికల్ డైరెక్టర్ ఉపాధ్యాయ బృందానికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపల్ విజయభాస్కర్

రాయదుర్గం,జూలై24.అక్షరటైమ్స్:- రాయదుర్గం పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ విజయ్ భాస్కర్ ఆధ్వర్యంలో జరిగిన మెగా పేరెంట్స్ - టీచర్స్ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాయదుర్గం జోనల్ ప్రధాన కార్యదర్శి నాగరాజు కోశాధికారి మద్దిలేటి ప్రభాకర్ గుమ్మగట్ట మండల జెవివి అధ్యక్షు డు తిప్పేస్వామి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జోనల్ ప్రధాన కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులకు అనేక అవకాశాలు ఉన్నాయని, వాటిని ఉపయోగించుకుని ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని కోరారు. పుస్తకాలతో పాటు గ్రంథాలయాలు ఉపయోగించుకుని పత్రిక పఠనం మరియు పోటీ పరీక్షల పుస్తకాలను చదివి మంచి ఉద్యోగాలు సాధించాలని కోరారు. నైతిక విలువలను పెంపొందించుకోవాలని చెప్పారు. జె వి వి జోనల్ కోశాధికారి ప్రభాకర మాట్లాడుతూ సమాజంలో సగభాగం ఉన్న మహిళలకు ప్రాతినిధ్యం లభించాలంటే సరైన విద్య అవసరమని చెప్పారు. ఆడపిల్లల చదువు వారి స్వయం సాధికారతకు, ఆర్థిక స్వాతంత్రానికి మరియు సమాజాభివృద్ధికి అత్యంత అవసరమని పేర్కొన్నారు. విద్య వల్ల ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని, స్వయం నిర్ణయాధికారం ఉంటుందని చెప్పారు. ఆరోగ్యం పై అవగాహన పెరుగుతుందని భవిష్యత్తులో కుటుంబానికి భద్రతతో పాటు పిల్లల చదువుల పట్ల ప్రాముఖ్యత వహిస్తారని చెప్పారు. ఆడపిల్ల చదివితే ఆ కుటుంబం మొత్తం అభివృద్ధి చెందుతుందని అన్నారు. మూఢనమ్మకాలను రూపుమాపడానికి వివక్షను తొలగించడానికి మహిళల విద్య ఎంతో ముఖ్యపాత్ర పోషిస్తుందన్నారు. సమాజంలో నేడు గంజాయి డ్రగ్స్ బారిన యువత పడుతున్నారని తల్లిదండ్రులు వారి పిల్లల పట్ల జాగ్రత్త వహించాలని హెచ్చరించారు. తమ పిల్లలు కళాశాలకు సక్రమంగా వెళుతున్నారా లేదా పరిశీలించాల్సిన బాధ్యత తల్లితండ్రులదేనని పేర్కొన్నారు. గుమ్మగట్ట మండల జె వి వి అధ్యక్షు డు తిప్పే స్వామి మాట్లాడుతూ గురువులను తల్లిదండ్రులను గౌరవించాలని వారు చెప్పిన బాటలో నడుచుకొని కుటుంబానికి మరియు గ్రామానికి వారు చదువుకున్న పాఠశాలలకు కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. కళాశాల ప్రిన్సిపల్ విజయ్ భాస్కర్ మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలతో కళాశాలకు పేరు తెచ్చారని, లెక్చరర్లు సైతం తమ సబ్జెక్టుల్లో అత్యుత్తమ మార్కుల సాధన కోసం కృషి చేశారని తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఇంటర్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లను మెడల్స్ ను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రంలో వాహనాల విస్తృత తనిఖీలు

ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి : సీఐ సుబ్బరాయుడు

బుక్కరాయసముద్రం, జులై 24. అక్షరటైమ్స్:- అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో సీఐ సుబ్బరాయుడుఎస్సై గోవిందు ఆధ్వర్యంలో విస్తృతంగా వాహనాల తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ సుబ్బరాయుడు మాట్లాడుతూ రోడ్డు నియమ నిబంధనలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని వాహనదారులకు సూచించారు.

తప్పనిసరి నిబంధనలు: 1. హెల్మెట్ ధరించాలి

,2. సీటు బెల్టు పెట్టుకోవాలి

,3. డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలి

,4. మద్యం సేవించి వాహనం నడపరాదు

,5. అతివేగం, రాష్ డ్రైవింగ్ చేయరాదు

,రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు పోలీసు శాఖ ఈ తనిఖీలు కొనసాగిస్తుందని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనదారుల భద్రత కోసమే ఈ తనిఖీలని ప్రజలు సహకరించాలని కోరారు.

డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, తల్లికి వందనం కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్పు కాలవ శ్రీనివాసులు

డి.హిరేహాల్,జూలై24.అక్షరటైమ్స్:- ప్రభుత్వ జూనియర్ కళాశాల డి.హిరేహాల్ నందు మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ ను శుక్రవారం కళాశాల లో ఉదయం 9:00 గంటల నుండి ప్రారంభమైనది ఈ కార్యక్రమంలో తల్లి తండ్రులు తరగతి గదిలో అధ్యాపకులతో సమావేశం అయ్యి వారి పిల్లల పురోగతి గురించి చర్చించారు. ఈ కార్యక్రమం నందు తల్లి, తండ్రులకు ఆటల పోటీలు నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమం లో తెలుగు దేశం పార్టీ మండల కన్వీనర్ మోహన్ రెడ్డి , రాష్ట్ర ఆర్య వైశ్య డైరెక్టర్ నాగల్లి రాజు మరియు శ్రీమతి పద్మావతి , రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ హనుమంత రెడ్డి కళాశాల అభివృద్ధి కమిటీ చైర్పర్సన్ సుశీలమ్మ మండల తహసీల్దార్, మండల అభివృద్ధి అధికారి, మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఇతల ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రభుత్వం పిల్లల విద్యాభివృద్ధి కోసం చేపడుతున్న సంక్షేమ పథకాలు అయిన తల్లికి వందనం, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర,, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, మరియు ఇతర పథకాల ప్రయోజనాల గురించి విద్యార్థులకు , వారి తల్లి తండ్రులకు వివరిస్తూ విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని తెలపడం జరిగినది. 2026 లో జరిగిన ఇంటర్మీడియట్ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన షైనింగ్ స్టార్ ఎన్నిక అయి ప్రతిభ అవార్డు పొందిన వి.చిట్టెమ్మ హెచ్ హి సి గ్రూప్ నందు 1000 మార్కులకు గాను 926 మార్కులు సాధించినందుకు శాసనసభ్య డు కాలవ శ్రీనివాసులు మరియు నాగలి రాజన్న కలిపి 20000 నగదు బహుమతి అందించి నీవు ఉన్నత చదువులకు మేము సహాయం చేస్తామని తెలిపినారు, తల్లి తండ్రులకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించడం జరిగింది, రాయదుర్గం శాసన సభ్య డు కాలవ శ్రీనివాసులుని నాగలి రాజు జూనియర్ కళాశాలను మీరు తెప్పించగలిగారు కానీ మౌలిక సదుపాయాలు లేవు కావున మనప్రభుత్వ వచ్చినది కళాశాలకు స్థలం మరియు తరగతి గదులను మంజూరు చేయించాలని కోరినారు అందుకు స్పందించిన శాసన సభ్య డు కాల్వ శ్రీనివాసులు కచ్చితంగా ఈ సంవత్సరంలోనే కళాశాలకు తరగతిగదులు వచ్చేవిధంగా నేను కృషిచేస్తానని తెలిపినారు. ఈ కార్యక్రమానికి కే.వీరేష్ ప్రధానాచార్యులు వారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమం లో కళాశాల అధ్యాపక, అధ్యపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

టిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్

పామిడి,జూలై24.అక్షరటైమ్స్:- స్థానిక పామిడి టిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాల పామిడిలో మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్ కుమార్ ఆధ్వర్యంలో ఈకార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్మిక సంక్షేమశాఖ బోర్డు చైర్మన్ వెంకటశివుడుయాదవ్ పాల్గొన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులను ఆహ్వానించి, విద్యార్థులు ప్రగతిపై తల్లిదండ్రులతో చర్చించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించారు. తదుపరి జరిగిన సమావేశం నందు అధ్యక్షులు మరియు అతిథులు ప్రసంగిస్తూ ప్రభుత్వం విద్యార్థులకు అందజేస్తున్న సౌకర్యాలు సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రామ్ కుమార్, వెంకటశివయాదవ్, పట్రా శ్రీనివాసులు, ప్రభాకరచౌదరి, ఆర్మీ లక్ష్మీనారాయణ, రామాంజి, హరిత, నరసూల్,ఉపాధ్యాయబృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు,పాఠశాల పూర్వ విద్యార్థులు, ఎస్ఎంసి సభ్యులు, స్థానిక నాయకులు, పాఠశాల దాతలు పాల్గొన్నారు. చివరగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని అందరూ స్వీకరించారు. కార్యక్రమం వైభవోపేతంగా, సమరోత్సహంగా ఆహ్లాదకరమైన వాతావరణం లో జరిగింది.

స్వచ్ఛందంగా పాటిస్తున్న బంద్ ను అడ్డుకోవడం దుర్మార్గమైన చర్య : ఎస్ఎఫ్ఐ

రాయదుర్గం,జూలై24.అక్షరటైమ్స్:- నీట్ పేపర్ లీకేజీకి వ్యతిరేకిస్తూ జరిగే బందును స్వచ్ఛందంగా ప్రైవేట్ విద్యాసంస్థలు బందు ప్రకటిస్తే ప్రభుత్వ విద్యాసంస్థలు మాత్రం పోలీసులను కాపలా పెట్టుకుని. బంద్ ను అడ్డుకోవడం దుర్మార్గం. ఎస్ ఎఫ్ ఐ , పి డి ఎస్ యు యూనియన్ల ఆధ్వర్యంలో విద్యార్థుల ఆత్మహత్యలకు నిరసనగా రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛందంగా బంద్ ప్రకటించాల్సింది పోయి బిజేపీ కి వత్తాసు పలుకుతున్న రాష్ట్ర ప్రభుత్వం రానున్న స్థానిక ఎన్నికలో కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తాం.ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు బంగి శివ పీ.డీ.ఎస్.యూ అనంతపురం ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజ్ పై శాంతియుతంగా బంద్ నిర్వహించిన. ఎస్ఎఫ్ఐ పీ.డీ.ఎస్.యూ నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం – కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీకేజ్ కు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ జులై 24న వామపక్ష విద్యార్థి, యువజన సంఘాలు చేపట్టిన రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ లో భాగంగా రాయదుర్గం నియోజకవర్గంలో శాంతియుతంగా బందు నిర్వహిస్తున్న నాయకులను రాయదుర్గం పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఎస్ఎఫ్ఐపీడీ ఎస్ యూ తీవ్రంగా ఖండిస్తున్నాయి.రాయదుర్గం పట్టణశీ లక్ష్మి బజారు నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద బంద్ నిర్వహించడానికి వెళ్లిన విద్యార్థి, యువజన సంఘాల నాయకులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ "పేపర్ లీకేజీలతో విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్న బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బంద్ నిర్వహిస్తే,నిరసన తెలిపే హక్కును కాలరాస్తున్నారు. నీట్ లీకేజ్ వల్ల దేశవ్యాప్తంగా 22 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటే, ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతున్నారు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.స్వచ్ఛందంగా బంద్ కు మద్దతు తెలిపిన ప్రైవేట్ విద్యాసంస్థలు. పోలీసులను కాపలా పెట్టుకుని బంద్ ను అడ్డుకున్న ప్రభుత్వ విద్యా సంస్థలు 2014 నుండి దేశవ్యాప్తంగా 152 పరీక్షా పేపర్లు లీక్ అయ్యాయి.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఈ అంశంపై స్పందించలేదుబీజేపీ అంటే భారతీయ జనతా పార్టీ కాదు, ఆంధ్రప్రదేశ్ లో బాబు–జగన్–పవన్ అని ఇప్పుడు అర్థమవుతోంది. విద్యార్థుల పక్షాన నిలబడాల్సిన రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి తొత్తుగా మారి అక్రమ అరెస్టులు చేయిస్తోందిఅని నాయకులు విమర్శించారు.కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు, అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేసే వరకు ఉద్యమాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు బంగి శివ జిల్లా ఉపాధ్యక్షు డు మల్లెల ప్రసాద్ ఎస్ ఎఫ్ ఐ నాయకులు వలి సచిన్ జస్వంత్ భాస్కర్, అజయ్, మారుతీ, రాజేష్, సూరి, ప్రశాంత్, వంశీ, శివ తిప్పరుద్ర పాల్గొన్నారు.పీడీఎస్ యూ నాయకులు శ్యామ్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

నీట్ లీక్‌పై దేశవ్యాప్త బంద్ కదిరిలో విద్యార్థి నేతల అరెస్టు

శాంతియుత నిరసనకు ముందే అదుపులోకి తీసుకున్న పోలీసులు

పోలీసుల చర్య ప్రజాస్వామ్యంపై దాడి : ఏఐఎస్ ఎఫ్ శేషం మహేంద్ర

ధర్మేంద్ర ప్రధాన్‌ను బర్తరఫ్ చేయాలని డిమాండ్

కదిరి,జూలై24.అక్షరటైమ్స్:- నీట్ పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారంపై దేశవ్యాప్తంగా విద్యార్థి సంఘాలు ఇచ్చిన విద్యాసంస్థల బంద్ పిలుపునకు మద్దతుగా కదిరిలో చేపట్టిన నిరసన కార్యక్రమం ఉద్రిక్తతకు దారితీసింది. బంద్‌లో పాల్గొనడానికి సిద్ధమైన ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐతో పాటు వామపక్ష విద్యార్థి, ప్రజా సంఘాల నాయకులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీనిపై నాయకులు పోలీస్ స్టేషన్‌లోనే నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐ ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి శేషం మహేంద్ర మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న నీట్ పరీక్ష పేపర్ లీకేజీ ఘటన దేశ విద్యా వ్యవస్థ విశ్వసనీయతను దెబ్బతీసిందని పేర్కొన్నారు. ఈ వ్యవహారానికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను వెంటనే బర్తరఫ్ చేయాలని, విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని శేషం మహేంద్ర డిమాండ్ చేశారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా ఆందోళన చేపట్టిన విద్యార్థులు, యువజనులపై లాఠీచార్జ్ చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విమర్శించారు. ప్రశ్నించే గొంతులను అణచివేసేందుకు పోలీసు వ్యవస్థను వినియోగించడం తగదని పేర్కొన్నారు. నీట్ పేపర్ లీకేజీపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో సమగ్ర విచారణ జరిపించి, కుట్రలో భాగమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కదిరిలో శాంతియుతంగా బంద్ నిర్వహించేందుకు సిద్ధమైన విద్యార్థి నాయకులను డిగ్రీ కాలేజీ దగ్గరికి వెళ్లి అదుపులోకి తీసుకోవడాన్ని వారు ఖండించారు. ప్రజాస్వామ్య హక్కులను హరిస్తూ నిరసనలను అణచివేయాలనే ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని, ఇటువంటి చర్యలను విరమించుకోవాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జీఎల్ నరసింహులు, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి నల్లజోడు పవన్, ఏఐఎస్ఎఫ్ , ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు విజయ్ కుమార్, పట్టణ కార్యదర్శి లియాఖత్, సీఐటీయూ పట్టణ కార్యదర్శి బాబ్ జాన్, ముస్తాక్, రామ్మోహన్, ఏఐటీయూసీ నాయకుడు మధు నాయక్, విద్యార్థి నాయకులు సిద్ధార్థ, విష్ణు, అనిల్ కుమార్, సాయి కుమార్, భువనేశ్వర్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు..

ఎంపీఈఓల ఉద్యమానికి ఏపీ ఎన్జీవోల అండ

12 ఏళ్లుగా సేవలు.. ఉద్యోగ భద్రత ఏదీ?

గౌరవప్రదమైన వేతనం కల్పించాలి.. ప్రభుత్వం వెంటనే స్పందించాలి

సహాయ నిరాకరణ శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపిన ఉద్యోగ, ప్రజాసంఘాల నేతలు

పుట్టపర్తి,జూలై24.అక్షరటైమ్స్:- వ్యవసాయ శాఖలో కీలకంగా పనిచేస్తున్న ఎంపీఈఓల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఏపీ ఎన్జీవో జిల్లా సంఘం అధ్యక్షుడు లింగ రామ్మోహన్ డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంపీఈఓలు చేపట్టిన సహాయ నిరాకరణ ఉద్యమం నాలుగో రోజైన శుక్రవారం శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రంలో కొనసాగింది. ఈ ఉద్యమానికి ఏపీ ఎన్జీవో జిల్లా సంఘంతో పాటు ఏఈఓ సంఘం, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం, పలు ప్రజాసంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు.ఉద్యమ శిబిరాన్ని సందర్శించిన ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షుడు లింగ రామ్మోహన్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో రైతులకు, ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఎంపీఈఓలు పనిచేస్తున్నారని తెలిపారు. వ్యవసాయ శాఖ అమలు చేసే ప్రతి కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లడంలో వారి పాత్ర కీలకమన్నారు. రైతులకు నిరంతరం అందుబాటులో ఉంటూ 24 గంటలు సేవలందిస్తున్న ఎంపీఈఓలు 12 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నా వారికి సరైన వేతన భద్రత, ఉద్యోగ భద్రత లేకపోవడం బాధాకరమన్నారు.ఏళ్ల తరబడి సేవలందిస్తున్న ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం ఇకనైనా పట్టించుకోవాలని ఆయన కోరారు. ఎంపీఈఓల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు గౌరవప్రదమైన వేతనం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఏఈఓ జిల్లా సంఘం అధ్యక్షుడు ఆనంద్ నాయక్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖలోని ప్రతి కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించడంలో ఎంపీఈఓలు కీలకపాత్ర పోషిస్తున్నారని తెలిపారు. రైతులకు, వ్యవసాయ శాఖకు మధ్య సమన్వయకర్తలుగా పనిచేస్తున్న వారికి ప్రభుత్వం తక్షణమే న్యాయం చేయాలని కోరారు. ఎంపీఈఓల సమస్యలు పరిష్కరించే వరకు తమ సంఘం తరఫున పూర్తి మద్దతు కొనసాగిస్తామని ప్రకటించారు.రిటైర్డ్ ఉద్యోగుల సంఘం, ఏపీ ఎన్జీవో సంఘం, ఏపీ ఏఈఓ సంఘం, వివిధ ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ ఎంపీఈఓల పోరాటం న్యాయమైనదని పేర్కొన్నారు. వారి సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఉద్యమానికి అండగా నిలుస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి సమస్యలకు పరిష్కారం చూపాలని కోరారు.కార్యక్రమంలో ఏపీ మహాశివ రాష్ట్ర అధ్యక్షుడు కళాధర్, సత్యసాయి తాలూకా అధ్యక్షుడు దేవేంద్ర, సహాయ అధ్యక్షుడు మురళి, ఆర్గనైజింగ్ సెక్రటరీ విజయ్ కుమార్, జిల్లా మినిస్టీరియల్ స్టాఫ్ అధ్యక్షుడు ఫక్రుద్దీన్, పంచాయతీరాజ్ రిటైర్డ్ సూపరింటెండెంట్ గఫూర్, ఎంపీఈఓ నాయకులు రవికుమార్, జాఫర్ వలి, రాజేష్ బాబు, గంగారాజు, భవ్య, అనిత, లావణ్య, మీనా తదితరులు పాల్గొన్నారు.

బంద్‌ను అడ్డుకోవడం దారుణం.. ప్రభుత్వ విద్యాసంస్థల వద్ద పోలీసు బందోబస్తుపై ఆగ్రహం

విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం.. నీట్ లీకేజీపై భగ్గుమన్న విద్యార్థి సంఘాలు

దున్నపోతుకు వినతిపత్రం అందజేసిన నాయకులు

పుట్టపర్తి,జూలై24.అక్షరటైమ్స్:- నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పుట్టపర్తిలో నిరసన చేపట్టారు. నీట్ పేపర్ లీకేజీని నిరసిస్తూ వామపక్ష విద్యార్థి, యువజన సంఘాలు రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం చేపట్టిన విద్యాసంస్థల బంద్‌లో భాగంగా ఏఐఎస్ఓ, యూఎస్ఎఫ్ఐ నాయకులు పుట్టపర్తిలో ఆందోళన నిర్వహించారు. పట్టణంలోని గణేష్ సర్కిల్ వద్ద విద్యార్థి నాయకులు ఉరితాడు మెడలో వేసుకుని వినూత్నంగా నిరసన తెలిపారు. అనంతరం దున్నపోతుకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఓ రాష్ట్ర కార్యదర్శి నిరంజన్, యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు పవన్‌కుమార్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న పేపర్ లీకేజీలకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీకేజీపై శాంతియుతంగా బంద్ నిర్వహిస్తూ నిరసన తెలిపిన ఏఐఎస్ఓ, యూఎస్ఎఫ్ఐ నాయకులను అరెస్టు చేయడం దారుణమన్నారు. తమ న్యాయమైన డిమాండ్ల కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని, ఆ హక్కును కాలరాసే విధంగా అక్రమ అరెస్టులకు పాల్పడటం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు.పేపర్ లీకేజీలతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. నీట్ పేపర్ లీకేజీ కారణంగా దేశవ్యాప్తంగా పలువురు విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యారని, విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సిన కేంద్ర ప్రభుత్వం ప్రశ్నించే గొంతుకలను అణచివేసేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. పేపర్ లీకేజీపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రైవేటు విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బంద్‌కు మద్దతు తెలిపాయని, ప్రభుత్వ విద్యాసంస్థల్లో మాత్రం పోలీసులను కాపలా పెట్టి బంద్‌ను అడ్డుకున్నారని నాయకులు ఆరోపించారు. విద్యార్థుల సమస్యలపై స్పందించాల్సిన ప్రభుత్వాలు ఆందోళనలను అణచివేసేందుకు పోలీసు బలగాలను వినియోగించడం దుర్మార్గమని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం చేపట్టిన బంద్‌కు విద్యాసంస్థలు సహకరించాలని కోరారు.2014 నుంచి దేశవ్యాప్తంగా 152 పరీక్షా పేపర్లు లీకైనట్లు నాయకులు పేర్కొన్నారు. వరుసగా చోటుచేసుకుంటున్న పేపర్ లీకేజీలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. పరీక్షా వ్యవస్థలో పారదర్శకత తీసుకురావడంతో పాటు భవిష్యత్తులో పేపర్ లీకేజీలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు.విద్యార్థుల పక్షాన నిలబడాల్సిన రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ విధానాలకు మద్దతుగా వ్యవహరిస్తోందని నాయకులు విమర్శించారు. విద్యార్థుల ఆందోళనలను అణచివేయడం కాకుండా వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని సూచించారు. రాష్ట్రంలో విద్యార్థి ఉద్యమాలను అణచివేసే చర్యలను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, నిరసనల్లో అరెస్టు చేసిన విద్యార్థి సంఘాల నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను పరిష్కరించే వరకు ఆందోళనలు, ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ కార్తీక్, ఏఐఎస్ఓ నాయకులు అక్షయ్, దినేష్, పవన్, తేజ, యశ్వంత్, సాయిచరణ్, వెంకట్రామిరెడ్డి, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లల బంగారు భవిష్యత్తు కోసం బడివైపు ఒక అడుగు

ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు

బుక్కరాయసముద్రం,జులై24.అక్షరటైమ్స్:- కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు బుక్కరాయసముద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్--టీచర్స్ మీటింగ్ 4.0, "పిల్లల బంగారు భవిష్యత్తు కోసం బడివైపు ఒక అడుగు" కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీ పూల నాగరాజు తో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి పాఠశాల వరకు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన లైబ్రరీ, స్పోర్ట్స్, వొకేషనల్, స్టెమ్ ల్యాబ్, ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ స్టాల్స్‌ను సందర్శించి, వారి ప్రతిభను, సృజనాత్మకతను అభినందించారు. విద్యార్థులు ప్రదర్శించిన నైపుణ్యాలు, పాఠశాలలో కల్పించిన సౌకర్యాలు ప్రభుత్వ విద్యలో వస్తున్న సానుకూల మార్పులకు నిదర్శనంగా నిలిచాయి అని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు విద్యాసంస్థలకు ధీటుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం విద్యారంగంలో పలు కీలక సంస్కరణలను అమలు చేస్తోంది. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన సన్నబియ్యంతో భోజనం అందించడం, తల్లికి వందనం పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు ఇంట్లో ఎంత మంది ఉంటే అంతమందికి రూ.15 వేల ఆర్థిక సహాయం అందించడం, సర్వేపల్లి రాధాకృష్ణ కిట్స్ ద్వారా నాణ్యమైన యూనిఫాంలు, అవసరమైన విద్యా సామగ్రిని అందించడం వంటి కార్యక్రమాలు విద్యార్థుల సంక్షేమానికి, వారి భవిష్యత్తు నిర్మాణానికి బలమైన పునాది వేస్తున్నాయి. విద్యా వ్యవస్థను ఆధునీకరించే క్రమంలో కూటమి ప్రభుత్వం లీప్ యాప్‌ను తీసుకొచ్చింది. ఇందులో విద్యార్థి హాజరు మొదలు ఇతర సమాచారాన్ని పొందుపరుస్తారు. ఇది విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకు కూడా ఎంతో ఉపయోగపడుతుంది అని అన్నారు. విద్యార్థులకు ఉత్తమ విద్యా వాతావరణం కల్పిస్తూ, ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను మార్చే దిశగా కృషి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రుల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు , పాఠశాల కమిటీ చైర్మన్ లింగమయ్య పాఠశాల పూర్వ విద్యార్థులు లక్ష్మీనారాయణ రామలింగారెడ్డి రవీంద్ర ,శ్రీరామ్ రెడ్డి మండల సింగిల్ విండో అధ్యక్షులు కేసన్న ఎంపీపీ సునీత మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శైలజ , నాయకులు శ్రీధర్ బాబు , జిసి బాబు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెరవలి జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాలలో ని మెగా పేరెంట్స్ 4.0 కార్యక్రమానికి హాజరైన శింగనమల మండల కన్వీనర్ గోరంట్ల మారుతి నాయుడు

శింగనమల,జూలై24. అక్షరటైమ్స్:- పిల్లల బంగారు భవిష్యత్తు కోసం బడివైపు ఒక అడుగు అనే నినాదం పై కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సింగనమల మండల కన్వీనర్ గోరంట్ల మారుతి నాయుడు పాఠశాల కు స్థలం ఇచ్చిన దాత శైలజ సర్పంచ్ రాజు సురేషు ఎస్ఎంసి చైర్మన్ వరదరాజులు హాజరయ్యారు తల్లిదండ్రుల ఉపాధ్యాయులతో ఆత్మీయ సమావేశంలో విద్యా పురోగతిపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మొదటిగా 9 గంటలకు జెండా ఆవిష్కరణ తల్లిదండ్రుల ముగ్గుల పోటీలు టాగ్ ఆఫ్ వార్ పోటీలు జరగడం జరిగింది ఆ తర్వాత జన్మనిచ్చిన తల్లులకు పాదాభివందనాలు చేస్తూ వాళ్లకి కాళ్లు కడగి పసుపు కుంకుమతో వారి పాదాలకు పూజ చేయడం జరిగింది తర్వాత ప్రధానోపాధ్యాయులు ముక్కర హరినాథ్ మాట్లాడుతూ టెన్త్ క్లాస్ రిజల్ట్ 80% వచ్చిందని వారిలో మొదట బహుమతి 4000/ రెండోవ, మూడోవ బహుమతి 2016 /రూపాయలు పారితోషము ఇవ్వడం జరిగింది.అదేవిధంగా సింగనమల మండల స్థాయిలో ఖో ఖో గెలుపొందిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ సిల్వర్ మెడల్స్ పిడి

నరసింహారెడ్డి గారు అతిథుల నుంచి మోడల్స్ అందజేపించారు ముగ్గుల పోటీలో గోల్పొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల కన్వీనర్ మారుతి నాయుడు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తులో తల్లిదండ్రులు పాత్ర అత్యవసరము కీలకమని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తల్లికి వందన కార్యక్రమం ఇంటిలో ఎంతమంది అయితే చదువుతూ ఉన్నారో ప్రతి ఒక్క విద్యార్థికి వర్తిస్తుందని ప్రభుత్వం విద్యాభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలను ప్రతి తల్లిదండ్రులకి సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించడం జరిగింది 2026 -27 10వ తరగతి విద్యార్థులు మండల స్థాయిలో మొదటి బహుమతి వస్తే వారికి తులం బంగారు ఇస్తామని ఈ సందర్భంగా మారుతి నాయుడు మాట్లాడటం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు గ్రామ సచివాలయం సిబ్బంది హెల్త్ డిపార్ట్మెంట్ ఏఎన్ఎం మరియు ఆశా వర్కర్లు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

నాలుగేళ్లుగా మూతపడే పరిస్థితిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలకు పునర్వైభవం

ముదిగుబ్బ,జులై24. అక్షరటైమ్స్:- ఉమ్మడి అనంతపురం, ప్రస్తుత శ్రీసత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలం ముదిగుబ్బ గ్రామం పాతవూరికి చెందిన ప్రభుత్వ పాఠశాల గత నాలుగు సంవత్సరాలుగా విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడంతో మూతపడే పరిస్థితిని ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలో జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ జాతీయ కన్వీనర్ బాసినేని వెంగమేష్ చౌదరి చొరవ తీసుకుని పాఠశాలను మూతపడకుండా కాపాడేందుకు కృషి చేశారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు గ్రామంలోని విద్యార్థుల తల్లిదండ్రులతో వ్యక్తిగతంగా సంప్రదింపులు జరిపి, ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించి, తమ పిల్లలను పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులను ఒప్పించారు. ఆయన చొరవతో పలువురు తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడంతో ప్రస్తుతం పాఠశాలలో 14 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలి ఆహ్వానం మేరకు ఈరోజు నిర్వహించిన మెగా పీటీఎం (తల్లిదండ్రుల సమావేశం) కార్యక్రమంలో బాసినేని వెంగమేష్ చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు ఆయనను అభినందించారు. గతంలో పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు దృష్టిలోపంతో బాధపడుతుండటంతో పాటు, పాఠశాలకు ఒకే ఒక్క ఉపాధ్యాయుడు ఉండటంతో విద్యార్థులకు బోధన పరంగా అనేక ఇబ్బందులు ఎదురయ్యాయని గ్రామస్థులు తెలిపారు. ఈ సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, పాఠశాలకు అదనంగా ఒక మంచి ఉపాధ్యాయురాలు వచ్చేలా కృషి చేయడంతో ప్రస్తుతం పాఠశాలలో విద్యా వాతావరణం మెరుగుపడిందని తల్లిదండ్రులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం పాఠశాలలో ఉపాధ్యాయుల అందుబాటు పెరగడం, విద్యార్థుల సంఖ్య 14కు చేరుకోవడం, బోధన సక్రమంగా కొనసాగుతుండటంతో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలను కాపాడేందుకు చొరవ తీసుకుని, తల్లిదండ్రులను ఒప్పించి విద్యార్థులను పాఠశాలలో చేర్పించడంతో పాటు ఉపాధ్యాయుల సమస్య పరిష్కారానికి కృషి చేసిన బాసినేని వెంగమేష్ చౌదరికి గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రజలు, తల్లిదండ్రులు, అధికారులు సమిష్టిగా కృషి చేస్తే గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ విద్య మరింత బలోపేతం అవుతుందని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు.

శాంతిభద్రతల పరిరక్షణకు సమన్వయంతో పనిచేయాలి

పట్నం పోలీస్ స్టేషన్‌లో పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామాల నాయకులతో సమావేశం

ముదిగుబ్బ,జులై24. అక్షరటైమ్స్:- శ్రీ సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండల రూరల్ పరిధిలోని పట్నం పోలీస్ స్టేషన్‌లో వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, ప్రజలు, సేవా తత్పరులు, వివిధ పార్టీల నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముదిగుబ్బ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీమతి సునీత, పట్నం సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ హర్షత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ముదిగుబ్బ మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, క్లస్టర్ నెం.3 ఇన్‌చార్జ్ చినగాని నరసింహ యాదవ్, మలకవేముల పంచాయతీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండి మల్లికార్జునతో పాటు వివిధ గ్రామాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలో ప్రజల భద్రతను మరింత బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా మహిళల శాంతిభద్రతల పరిరక్షణకు చేపట్టాల్సిన కార్యక్రమాలు, ప్రజల్లో భద్రతపై అవగాహన కల్పించే విధానాలపై సమీక్ష నిర్వహించారు. పట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాల ప్రధాన రహదారులు, ముఖ్య కూడళ్ల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం ద్వారా నేరాల నియంత్రణతో పాటు ప్రజలకు మరింత భద్రత కల్పించవచ్చని సమావేశంలో అభిప్రాయపడ్డారు. అదేవిధంగా మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు అవసరమైన కార్యాచరణపై నాయకులు, ప్రజలు తమ అభిప్రాయాలను పోలీసు అధికారులతో పంచుకున్నారు. భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళికలపై చర్చించి, ప్రజల భాగస్వామ్యంతో ముందుకు వెళ్లాలని నిర్ణయించారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు వివిధ అంశాలపై వాల్ పోస్టర్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. పోస్టర్లు ఏర్పాటు చేయాల్సిన ముఖ్యమైన ప్రదేశాలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లో వాల్ పోస్టర్లు ఏర్పాటు చేసేందుకు ఎంపీడీవో అనుమతి పొందినట్లు తెలిపారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసు శాఖతో పాటు అన్ని ప్రభుత్వ శాఖలు, ప్రజాప్రతినిధులు, గ్రామాల నాయకులు, ప్రజలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని సమావేశంలో పేర్కొన్నారు. ప్రజల సహకారంతోనే నేరాల నియంత్రణ, మహిళల భద్రత, సామాజిక భద్రతను మరింత పటిష్టం చేయగలమని పోలీసు అధికారులు తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటు, వాల్ పోస్టర్ల తయారీ మరియు ఏర్పాటు వంటి కార్యక్రమాలకు అవసరమైన ఆర్థిక సహకారాన్ని సి.ఎస్.ఆర్. ప్రాజెక్టు ద్వారా ప్రజలను భాగస్వామ్యం చేస్తూ సమీకరించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి పలువురు నాయకులు, సేవా తత్పరులు తమ వంతు ఆర్థిక సహకారం అందించారు. ఇందులో చినగాని నరసింహ యాదవ్ రూ.20,000, బండి మల్లికార్జున రూ.10,000, మునుస్వామి నాయక్ రూ.10,000, పైపులు రమణప్ప రూ.10,000, పల్ల సాంబశివ యాదవ్ రూ.5,000

చొప్పున ఆర్థిక సహాయం అందించారు. వీరితో పాటు పలువురు దాతలు, ప్రజలు ముందుకు రావడంతో మొత్తం సుమారు రూ.1.50 లక్షల వరకు ఆర్థిక సహాయం సమకూరినట్లు తెలిపారు. ప్రజల భద్రత కోసం చేపడుతున్న ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ముదిగుబ్బ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీమతి సునీత కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటు, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు విజయవంతం కావడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆమె కోరారు. పోలీసు శాఖకు ప్రజలు అందించే సహకారం వల్ల గ్రామాల్లో శాంతిభద్రతలు మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో పట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలను మరింత పటిష్టం చేసేందుకు సమష్టిగా కృషి చేయాలని సమావేశంలో నిర్ణయించారు.

ఎనుములవారిపల్లి జడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా మెగా పీటీఎం కార్యక్రమం

ముదిగుబ్బ,జులై24. అక్షరటైమ్స్:- ధర్మవరం నియోజకవర్గం, ముదిగుబ్బ మండలం, మలకవేముల పంచాయతీ పరిధిలోని ఎనుములవారిపల్లి జడ్పీహెచ్ఎస్ హైస్కూల్‌లో మెగా పీటీఎం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల విద్యాభివృద్ధి, వారి ప్రగతి, పాఠశాలలో విద్యా ప్రమాణాల మెరుగుదలపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి చర్చించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముదిగుబ్బ రూరల్ సీఐ శ్రీమతి సునీత, ముదిగుబ్బ పట్టణ ఎస్ఐ శ్రీ హర్షత్, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి, క్లస్టర్ నం. 3 ఇన్‌చార్జి శ్రీ చిన్నగాని నరసింహ యాదవ్, మలకవేముల టీడీపీ పంచాయతీ అధ్యక్షులు శ్రీ బండి మల్లికార్జున, స్కూల్ కమిటీ చైర్మన్ శ్రీ సుధాకర్ పాల్గొన్నారు. వీరితో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, టీడీపీ నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు చేరువవుతున్నాయని పేర్కొన్నారు. ఎరాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ బాబు ఆధ్వర్యంలో విద్యారంగంలో ఆధునిక సాంకేతికతను వినియోగించడంతో పాటు నూతన విద్యా విధానాలను ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఉపాధ్యాయులను ఎక్స్‌పోజర్ విజిట్లకు పంపించడం ద్వారా ఇతర ప్రాంతాల్లో అమలవుతున్న ఉత్తమ విద్యా విధానాలు, బోధనా పద్ధతులను అధ్యయనం చేసే అవకాశం కల్పిస్తూ వారి నైపుణ్యాలను మరింత పెంపొందిస్తున్నారని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్‌లోని పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు, ఇతర ప్రాంతాల్లో అమలవుతున్న ఉత్తమ విద్యా విధానాలను రాష్ట్రంలోనూ అమలు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వివరించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. విద్యార్థుల చదువు, ప్రవర్తన, హాజరు, ప్రతిభ, భవిష్యత్ లక్ష్యాలపై తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు దృష్టి సారించాలని సూచించారు. పిల్లల విద్యాభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి, వారిని ప్రోత్సహిస్తూ ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న 'తల్లికి వందనం' పథకం ద్వారా అందుతున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని ముఖ్య అతిథులు కోరారు. ఈ పథకం విద్యార్థుల విద్యాభ్యాసానికి ప్రోత్సాహం అందించడంతో పాటు కుటుంబాలపై ఉన్న ఆర్థిక భారాన్ని కొంతమేర తగ్గించేందుకు దోహదపడుతుందని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ, ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు కూడా పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ పాఠశాల కార్యక్రమాల్లో చురుకుగా భాగస్వాములు కావాలని కోరారు. మెగా పీటీఎం కార్యక్రమం ద్వారా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య మరింత సమన్వయం ఏర్పడుతుందని, విద్యార్థుల విద్యా ప్రగతిని మెరుగుపరిచేందుకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్కూల్ కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు మరియు కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ముఖ్య అతిథులు అభినందనలు తెలిపారు.

కార్మికులకు రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాలి

కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి

30, 31 తేదీల్లో కలెక్టరేట్ల వద్ద ధర్నాలు: సీఐటీయూ

కొత్తచెరువు,జూలై24. అక్షరటైమ్స్:- ప్రభుత్వ కార్యాలయాల్లో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికుల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని సీఐటీయూ మండల కార్యదర్శి ముత్యాలు మండిపడ్డారు. కార్మికులకు కనీస వేతనాలను అమలు చేయడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టనున్న ఆందోళనలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగులను కలిసి కార్మికుల సమస్యలపై అవగాహన కల్పిస్తూ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం సీఐటీయూ మండల కార్యదర్శి ముత్యాలు మాట్లాడుతూ ప్రభుత్వ

కార్యాలయాల్లో ఏళ్ల తరబడి కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకపోవడం అన్యాయమన్నారు.కార్మికులకు నెలకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏళ్ల తరబడి సేవలు అందిస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఒకే పని చేస్తున్న ఉద్యోగుల మధ్య వేతనాల్లో వ్యత్యాసాలు లేకుండా సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు సామాజిక భద్రత కల్పించడంతో పాటు పీఎఫ్ తదితర సౌకర్యాలు అందించాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసే విధానాలను అవలంబిస్తోందని ముత్యాలు ఆరోపించారు. కార్మికుల హక్కులను పరిరక్షించేందుకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 30, 31 తేదీల్లో కలెక్టరేట్ కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఉద్యోగులు, కార్మికులు, వీఆర్ఏలు, ఆటో కార్మిక సంఘాల నాయకులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు శంకర్‌రెడ్డి, మారెప్ప, రామాంజి, నాగభూషణ్, పెద్దన్న, గంగాద్రి, నారాయణ, వీఆర్ఏల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా దస్తావేజు లేఖర్లకి అన్యాయం జరగనివ్వకండి : ఆప్ జిల్లా కన్వీనర్

డా"బి.వెంకట రమణ(బాబు)

రాయదుర్గం,జూలై24. అక్షరటైమ్స్:- రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్ మరియూ స్టాంపుల శాఖలో పీపీపీ విధానం అమలుకు విడుదల చేసిన జిఓ నెంబర్ 396 తో తీవ్ర గందరగోళం చోటు చేసుకుందని వెంటనే ప్రభుత్వం 396 జిఓ ని రద్దు చెయ్యాలని ఆయన అన్నారు. శుక్రవారం రాయదుర్గం సబ్ రిజిస్టర్ కార్యాలయం ఎదుట రాయదుర్గం దస్తా వే జులలేఖరులుఅండ్ స్టాంప్ వెండర్లు సంక్షేమ సంఘం వారు ఏర్పాటు చేసిన 5 వ రోజు నిర్వదిక "పెన్ డౌన్" ఉద్యమానికి రాయదుర్గం ఆప్ కన్వీనర్ ఎస్ కె అబ్దుల్లా తో కలిసి ఆయన నిరసనలో కలిసి మద్దతు తెలిపారు.అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా దస్తావేజు లేఖరులు రిజిస్ట్రేషన్ మరియూ స్టాంపుల శాఖలో పీపీపీ విధానాన్నీ వ్యతిరేకిస్తూ ఈనెల 20 నుండి 31 వరకూ తమ సేవలు నిలిపేసి తమ నిరసన తెలుపుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం మొదటి దశగా 26 జిల్లాల్లో పీపీపీ విధానాన్ని కొనిసాగించి రెండో దశలో 294 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో కొనసాగిస్తారనే ఆందోళన తో రాష్ట్ర వ్యాప్త దస్తావేజు లేఖరులు ఉన్నారని ప్రజలు ఇబ్బంది పడకుండా పరిపాలన సౌలభ్యం కోసం ప్రభుత్వం వెంటనే నిర్ణయం జిఓ నంబరు 396 వెనక్కి తీసుకోవాలని డా బి వెంకట రమణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రైల్వేశాఖ వారు రైతుల భూములలో కంచే పాతున్నారు

రైల్వే కాంట్రాక్టర్ పై రైతులు ఆగ్రహం

పామిడి,జూలై24. అక్షరటైమ్స్:- స్థానిక పామిడి మేజర్ పంచాయతీ పరిధిలోని కొండాపురం గ్రామానికి చెందిన రైతుల భూములలో రైల్వే కాంట్రాక్టర్ శుక్రవారం ఫినిషింగ్ కంచే నాటుతుండడంతో రైతులు ఆగ్రహం వ్యక్తపరిచారు. రైతులకు తెలియపరచకుండా వారి భూములలో అక్రమంగా దాదాపు 20అడుగులు రైతుల భూముల్లో ఫినిషింగ్ రాళ్లు పాతుతుండగా

ఉక్కుముడిగా రైతులు నిలిపివేశారు. ఈ విషయాన్ని మండల సర్వేయర్ దృష్టికి తీసుకువెళ్లి, అన్యాయంగా అక్రమంగా రైల్వే హద్దు కాదని మాభూములలో పాదుతున్నారని విన్నవించుకున్నారు. ఆయన వెంటనే స్పందించి కాంట్రాక్టర్కు ఫోన్ ద్వారా కొలతలు అయిపోయిన తర్వాత ఫినిషింగ్ కంచె నిర్మించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ మురళీధర, రైతులు సాగర్ రెడ్డి రామాంజనేయులు తదితర రైతులు పాల్గొన్నారు.

తల్లి తండ్రుల ఆత్మీయ సమావేశం

పెద్దవడుగూరు,జులై24. అక్షరటైమ్స్:- తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేందుకు పాఠశాలల్లో మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ ఏర్పాటు చేసారని మండల విద్యాశాఖ అధికారి రాముడు గురు ప్రసాద్ ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్ రెడ్డి శేషాచలం మదు కుమార్ అన్నారు పెద్దవడుగూరు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ముందుగా ఆహ్లాదకరమైన వాతావరణంలోపలు పోటీలు,సాంస్కృతిక కార్యక్రమాలునిర్వహించారు పలు పాఠశాల లో నిర్వహించిన తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపిడిఓ బారెన్ సాహెబ్ విద్యాశాఖ అధికారులు రాముడు గురు ప్రసాద్ హాజరై మాట్లాడుతూ ఎంచుకున్న రంగంలో విజయం సాధించేవరకు కృషి పట్టుదలతో ముందుకు సాగాలన్నారు ప్రతి విద్యార్థి అన్ని సబ్జెక్టులో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించుకోవాలన్నారు, ప్రభుత్వం అందిస్తున్న విద్యా వనరులను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని అన్నారు ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి శేషాచలం మధుకుమార్ పుల్లయ్య మాట్లాడుతూ విద్యార్థుల శారీరక మానసిక వికాసానికి తల్లిదండ్రుల ఆత్మీయ కలయిక ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యా ప్రణాళికతో పిల్లల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందన్నారు విద్యార్థులను తల్లిదండ్రులు ప్రతిరోజు గమనిస్తూ ఉండాలని అన్నారు కార్యక్రమంలో పలు పాఠశాలల ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

కస్తూరిబా హైస్కూల్‌లో ఇంటర్ విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నుల పంపిణీ

ముదిగుబ్బ,జులై24. అక్షరటైమ్స్:- ముదిగుబ్బ మండల కేంద్రంలోని కస్తూరిబా హైస్కూల్‌లో ఇంటర్ విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులను విద్యాపరంగా ప్రోత్సహించడంతో పాటు, వారికి అవసరమైన విద్యా సామగ్రిని అందించాలనే ఉద్దేశంతో ఆర్య వైశ్య యువజన నాయకులు కృష్ణం మహేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు అందజేశారు. ఎ ఈ కార్యక్రమంలో ముదిగుబ్బ మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ తుమ్మల మనోహర్, డీడీఓ జనార్దన్ రావు, ఎంఈఓ రమణప్ప ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులతో మాట్లాడి వారి విద్యాభ్యాసం, చదువులో ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలుసుకున్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని మంచి ఫలితాలు సాధించాలని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆశయాలను నెరవేర్చే విధంగా ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలని సూచించారు. ఎవిద్యార్థులకు అవసరమైన నోట్‌బుక్స్, పెన్నులను అందించడం ద్వారా వారి చదువుకు కొంతమేర సహకారం అందించిన కృష్ణం మహేష్‌ను ఈ సందర్భంగా అభినందించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని వారు పిలుపునిచ్చారు. విద్యార్థులు అందించిన విద్యా సామగ్రిని సద్వినియోగం చేసుకొని కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు అందజేయడంతో పాఠశాల ప్రాంగణంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.

విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమన్వయం కీలకం

మెగా పీటీఎం 4.0 కార్యక్రమంలో తుమ్మల మనోహర్

ముదిగుబ్బ,జూలై24.అక్షరటైమ్స్:- విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య సమన్వయం ఎంతో కీలకమని ముదిగుబ్బ మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ తుమ్మల మనోహర్ పేర్కొన్నారు. ముదిగుబ్బ మండల కేంద్రంలోని వడ్డికోటర్స్, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో నిర్వహించిన మెగా పీటీఎం 4.0 కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థుల విద్యా ప్రగతి, పాఠశాలల్లో అందుతున్న విద్యా బోధన, విద్యార్థుల హాజరు, క్రమశిక్షణ, చదువులో వారి ప్రతిభ వంటి అంశాలపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలిసి చర్చించారు. విద్యార్థులు కేవలం పాఠ్యాంశాల్లోనే కాకుండా అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పీటీఎం కార్యక్రమానికి డీడీవో జనార్దన్ రావు, ఎంఈవో రమణప్ప, అర్బన్ సీఐ శివరాముడు, ముదిగుబ్బ మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ తుమ్మల మనోహర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యా ప్రగతిపై సమీక్ష నిర్వహించి, తల్లిదండ్రులతో మాట్లాడారు. విద్యార్థుల భవిష్యత్తుకు అవసరమైన అంశాలపై తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు. అనంతరం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పీటీఎం కార్యక్రమంలో డీడీవో జనార్దన్ రావు, ఎంఈవో రమణప్ప, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ తుమ్మల మనోహర్ పాల్గొన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యా బోధన, విద్యార్థుల హాజరు, చదువులో వారి పురోగతి తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థుల విద్యా సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని సూచించారు. కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో నిర్వహించిన మెగా పీటీఎం కార్యక్రమంలో కూడా డీడీవో జనార్దన్ రావు, ఎంఈవో రమణప్ప, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ తుమ్మల మనోహర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య యువజన సంఘం తరపున మహేష్ ఇంటర్ విద్యార్థులకు నోట్‌బుక్లు, పెన్నులను పంపిణీ చేశారు. విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందజేయడం ద్వారా వారిని చదువుపై మరింత ఆసక్తి పెంచేందుకు సహకరిస్తున్న ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా తుమ్మల మనోహర్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు పాఠశాలల్లో అందించే విద్యతో పాటు తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంపై ఆధారపడి ఉంటుందని అన్నారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ప్రతిరోజూ పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని సూచించారు. పిల్లలలో ఉన్న ప్రతిభను గుర్తించి, వారి ఆసక్తికి అనుగుణంగా ప్రోత్సహించాలని తెలిపారు. విద్యార్థుల సమస్యలు, చదువులో ఎదుర్కొంటున్న ఇబ్బందులు, పాఠశాలల్లో అవసరమైన సౌకర్యాల గురించి తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో ఎప్పటికప్పుడు చర్చించాలని సూచించారు. పాఠశాలల్లో తల్లిదండ్రులు తరచుగా ఉపాధ్యాయులను కలుసుకోవడం ద్వారా తమ పిల్లల విద్యా ప్రగతిని తెలుసుకోవచ్చని తెలిపారు. విద్యార్థులలో క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యత వంటి లక్షణాలను పెంపొందించడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి పనిచేయాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనం పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు అందుతున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని పిల్లల విద్యాభ్యాసానికి ఉపయోగించుకుని, వారిని క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని తల్లిదండ్రులను కోరారు. విద్యార్థులు చదువులో ముందుకు సాగేందుకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. తల్లికి వందనం వంటి పథకాలు విద్యార్థులు చదువును కొనసాగించేందుకు ప్రోత్సాహాన్ని అందించడంతో పాటు, తల్లిదండ్రులపై ఉన్న ఆర్థిక భారాన్ని తగ్గించడంలో కూడా దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో మంచి స్థాయికి ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మెగా పీటీఎం కార్యక్రమాల ద్వారా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య మరింత సాన్నిహిత్యం ఏర్పడుతుందని, విద్యార్థుల విద్యా ప్రగతిపై సమగ్రంగా చర్చించేందుకు ఈ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని వారు పేర్కొన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారిని ఉన్నత లక్ష్యాల వైపు నడిపించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యాశాఖ సిబ్బంది, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు. పాఠశాలల్లో నిర్వహించిన మెగా పీటీఎం కార్యక్రమాల్లో విద్యార్థుల తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని తమ పిల్లల విద్యా ప్రగతి, భవిష్యత్‌పై ఉపాధ్యాయులతో చర్చించారు.

నల్లచెరువులో ఉత్సాహంగా మెగా పీటీఎం 4.0 కార్యక్రమం

విద్యా వికాసానికి తల్లిదండ్రుల భాగస్వామ్యం

తండ్రి జ్ఞాపకార్థం కమ్యూనిటీ హాల్ నిర్మిస్తా.. టీడీపీ మండల కన్వీనర్ పి. రాజశేఖర్ బాబు ప్రకటన

మూడు దశాబ్దాల పాటు సేవలందించిన తెలుగు పండిట్ యగేశ్వరయ్య పేరును చిరస్థాయిగా నిలిపే నిర్ణయం

నల్లచెరువు,జూలై24.అక్షరటైమ్స్:- రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా పేరెంట్--టీచర్ మీటింగ్ (పీటీఎం) శుక్రవారం నల్లచెరువు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్సాహభరితంగా జరిగింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ఆర్డీఓ కళావతి, ఎమ్మార్వో రవి నాయక్, టీడీపీ మండల కన్వీనర్ పి. రాజశేఖర్ బాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి తల్లిదండ్రుల భాగస్వామ్యం ఎంతో కీలకమని ఆర్డీఓ కళావతి పేర్కొన్నారు. చిన్న వయస్సులోనే విద్యార్థులకు సెల్‌ఫోన్లు, బైకులు ఇవ్వకుండా వారి భవిష్యత్‌పై దృష్టి పెట్టాలని తల్లిదండ్రులకు సూచించారు. టీడీపీ మండల కన్వీనర్ పి. రాజశేఖర్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

తండ్రి సేవలకు చిరస్మరణీయ గౌరవం

కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాలలో కమ్యూనిటీ హాల్ అవసరాన్ని రాజశేఖర్ బాబు దృష్టికి తీసుకురాగా, ఆయన వెంటనే స్పందించారు. తన సొంత నిధులతో, తన తండ్రి దివంగత తెలుగు పండిట్ యగేశ్వరయ్య పేరుమీద డైనింగ్ హాల్ నిర్మించి అందజేస్తానని ప్రకటించడంతో సభలో హర్షధ్వానాలు వ్యక్తమయ్యాయి. యగేశ్వరయ్య ఇదే నల్లచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దాదాపు 30 సంవత్సరాల పాటు తెలుగు పండిట్‌గా సేవలందించి వేలాది మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పారు. ఉపాధ్యాయ సంఘాల ఉద్యమాల్లోనూ కీలక పాత్ర పోషించిన ఆయన ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) ప్రముఖ నాయకుడిగా ఉపాధ్యాయుల హక్కుల కోసం నిరంతరం కృషి చేశారు. అలాంటి మహోన్నత గురువు పేరును పాఠశాలలో శాశ్వతంగా నిలిచేలా కమ్యూనిటీ డైనింగ్ హాల్ నిర్మించాలని ఆయన కుమారుడు రాజశేఖర్ బాబు తీసుకున్న నిర్ణయాన్ని ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రశంసించారు.

తల్లుల ఆటల పోటీలు.. విజేతలకు బహుమతులు

మెగా పీటీఎంలో భాగంగా విద్యార్థుల తల్లుల కోసం నిర్వహించిన ఆటల పోటీలు ఆకట్టుకున్నాయి. విజేతలకు అతిథులు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం విజయలక్ష్మి, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ బాబా, ఫిజికల్ డైరెక్టర్ షఫీ,ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం (KGBV) మైనారిటీ స్కూల్,మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ (మీ్రూ 4.0) కార్యక్రమంలో పాల్గొన్న

టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి డాక్టర్ పత్తి హిమబిందు

గుంతకల్,జూలై24.అక్షరటైమ్స్:-(ప్రతినిధి గుమ్మనూరు హరి) : గుంతకల్ పట్టణం నందు గల టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి డాక్టర్ పత్తి హిమబిందు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అలాగే ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు గుంతకల్ ఇన్చార్జ్ నారాయణస్వామి ఆదేశాల మేరకు మన రాష్ట్ర మార్గదర్శకత్వంలో రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా పేరెంట్టీచర్ మీటింగ్ (మీ్రూ 4.0) కార్యక్రమం గుంతకల్లు పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం (ఖ+దీఎ) మైనారిటీ స్కూల్‌లో ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణలో నిర్వహించబడింది. ఎఈ సందర్భంగా విద్యార్థుల విద్యా పురోగతి, హాజరు, అభ్యాస ఫలితాలు, ప్రభుత్వ విద్యా కార్యక్రమాలు, తల్లిదండ్రుల బాధ్యతలు, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ పత్తి హిమబిందు హాజరై మాట్లాడుతూ, విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు కోసం పాఠశాల తల్లిదండ్రులు సమన్వయంతో పనిచేయాలని, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలని సూచించారు. టెన్త్ క్లాస్, ఇంటర్మీడియట్ క్లాస్‌లలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు మరియు ప్రశంసాపత్రాలు అందజేశారు. క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులకు కూడా పతకాలు, సర్టిఫికెట్లు అందించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వాల్మీకి కదిరప్ప, కసాపురం రామన్న, పార్టీ మరియు కూటమి నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు పలువురు పాల్గొన్నారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రులు ఆత్మీయ సమావేశం

మెగా టీచర్స్ పేరెంట్స్ మీటింగ్ 4.0 కార్యక్రమంలో పాల్గొన్న గుజిరి కాజా

గుంతకల్, జూలై 24. అక్షరటైమ్స్:-(ప్రతినిధి గుమ్మనూరు హరి) : గుంతకల్ పట్టణం నందు గల ఈరోజు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆదర్శ్ ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం లో కూడిన మెగా టీచర్స్ మరియు పేరెంట్స్ మీటింగ్ లో 4,0 కార్యక్రమంలో పాల్గొన్న ఎక్స్ మైనారిటీ గుజిరి కాజా ఆయన మాట్లాడుతూ ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు అలాగే గుంతకల్ ఇన్చార్జ్ నారాయణస్వామి ఆదేశాలు మేరకు ఈ కార్య క్రమనికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "తల్లిదండ్రులే పిల్లలకు ప్రత్యక్ష దైవం. ప్రతిరోజూ వారి కాళ్లకు నమస్కరించి ఆశీస్సులు తీసుకుంటే జీవితంలో మంచి మార్గంలో ముందుకు సాగుతారు" అని విద్యార్థులకు సూచించారు. నేడు కూటమి ప్రభుత్వం, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో విద్యారంగంలో అనేక సంస్కరణలు అమలు చేస్తున్నారని తెలిపారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా నాణ్యమైన భోజనం అందిస్తున్నారని, అలాగే సర్వేపల్లి రాధాకృష్ణ మిషన్ ద్వారా విద్యార్థులకు బ్యాగులు, రెండు జతల యూనిఫాంలు, షూస్, బెల్ట్, నోట్‌బుక్స్ తదితర విద్యా సామగ్రిని ఉచితంగా అందిస్తున్నారని వివరించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో గొప్ప స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అలాగే "తల్లికి వందనం" పథకం ద్వారా కుటుంబంలో చదువుతున్న ప్రతి విద్యార్థికి రూ.13,000 చొప్పున తల్లి ఖాతాలో జమ చేస్తున్నామని తెలిపారు. చివరగా విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని, మంచి విలువలను అలవర్చుకుని, సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటించి, వారికి అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత గురించి అడిగి తెలుసుకుని, వారితో పాట్టు 21 వార్డ్ కౌన్సిలర్ కృపాకర్ ,22 వ వార్డ్ ఇంచార్జ్ మాజీ కౌన్సిలర్, గుంతకల్ పట్టణ ఉపాధ్యక్షురాలు గుత్తి యాస్మిన్, కె వాలి భాషా,వి.రహమతుల్లా మరియు బడి పిల్లల తల్లిదండ్రులుతో కలిసి భోజనంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ మైనారిటీ అధ్యక్షుడు గుజరికాజా, వలి భాషా, మాజీ కౌన్సిలర్ కృపాకర్ మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు కూటమి నాయకులు పాల్గొన్నారు.

వర్షం కోసం గ్రామల్లో రామస్వామి భజనలు

తాడిమర్రి,జూలై24.అక్షరటైమ్స్:- పిన్నదరి గ్రామంలో శుక్రవారం ఉదయం వర్షం కోసం పూజలు భజనలు నిర్వహించడం జరిగింది.గ్రామ నడిబొడ్డున గల శ్రీరామ స్వామి దేవాలయంలో ఉదయం నుంచి విరాటపర్వం పారాయణం మరియు పిన్నదరి గ్రామ ప్రజలు భజనలు నిర్వహించడం మంగళహారతి నిర్వహించరుభజనలు చేస్తూ గుంజె పల్లి,నలిపిరెడ్డిపల్లి,కునుకుంట్ల మద్దెల చెరువు భీమారాయనపేట మీదుగా సాయంకాలం పిన్న దరి కీ పెద్దలు చేరుకున్నారు ఇప్పటికైనా వరుణ దేవుడు కరుణిస్తే పిన్నదరి గ్రామ ప్రజలు వేసుకున్న పంటలకు తాగునీటికి సాగు నీటికి ఇటువంటి ఇబ్బంది ఉంటుందని భగవంతుని కోరుకుంటున్నాను

ప్రహరీ గోడను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

గాండ్లపెంట,జూలై24.అక్షర టైమ్స్:- మండల కేంద్రంలోని పీఎం శ్రీ ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన ప్రహరీ గోడను ఎమ్మెల్యే కందికుంట శుక్రవారం రూ 90 లక్షలతో వెయ్యి మీటర్ల మేర గోడను నిర్మించారు మొదటిగా పూజలు నిర్వహించి శిలాఫలకాని ఆవిష్కరణ ఉంచారు అనంతరం పాఠశాల కమిటీ చైర్మన్ బాబాజాన్ ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్ టిడిపి మండల కన్వీనర్ వెంకట ప్రసాద్ ఎంపీపీ సోమశేఖర్ రెడ్డి కూటమి నాయకులు వెంకటరమణ రెడ్డి అక్రమ భాష దొనకొండ ఆనంద్ లతో కలిసి ప్రారంభించారు అనంతరం పాఠశాల ఆవరణంలో ఉపాధి అధికారులతో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ తహసిల్దార్ నరసింహులు ఏపీవో చంద్రశేఖర్

గుంతకల్ పట్టణంలో విద్యాసంస్థల బంద్ ప్రశాంతం

గుంతకల్,జూలై24.అక్షరటైమ్స్:-(ప్రతినిధి గుమ్మనూరు హరి) : గుంతకల్ పట్టణం నందు గల విద్యాసంస్థల నీట్ ప్రశ్నాపత్రం లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్న(pdsu,sfi,nsui,dyfi,brave,) సంఘాల ఆధ్వర్యంలో గుంతకల్లు పట్టణం విద్యాసంస్థల బంద్ ప్రశాంతంగా జరిగింది అలాగే పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించిన నాయకులు అనంతరం పొట్టి శ్రీరాములు సర్కిల్లో ధర్నా చేపట్టారు అలాగే పోలీసులు ఎటువంటి గొడవలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంల మొత్తం విద్య సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రజలతో మమేకం సమస్యలకు పరిష్కారం

తాడిపత్రి,జూలై24.అక్షరటైమ్స్:- ప్రజలతో నేరుగా మమేకమై సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టే లక్ష్యంతో తాడిపత్రి శాసనసభ్యులు జెసి అస్మిత్ రెడ్డి శుక్రవారం పట్టణంలోని సుంకులమ్మపాలెం ప్రాంతంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులతో ముఖాముఖిగా మాట్లాడారు. అంతేకాకుండా సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో తాగునీటి సరఫరా, మురుగునీటి కాలువలు, వీధి రహదారులు, పారిశుద్ధ్యం, వీధి దీపాల నిర్వహణతో పాటు ఇతర మౌలిక సదుపాయాలకు సంబంధించిన సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను ఓపికగా విన్న ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి వెంటనే సంబంధిత శాఖల అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, పెండింగ్‌లో ఉన్న సమస్యలను ఆలస్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని అధికారులకు స్పష్టం చేసిన ఎమ్మెల్యే, ప్రజలకు ఇబ్బందులు కలిగించే సమస్యలను ప్రాధాన్యత ఆధారంగా పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండటం, వారి సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించడం తమ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల ఫలితాలు ప్రతి ఇంటికి చేరేలా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి అన్నారు., తాడిపత్రి పట్టణ అభివృద్ధికి అవసరమైన ప్రతి పనిని దశలవారీగా పూర్తి చేస్తామని హామి ఇచ్చారు. తమ సమస్యలను స్వయంగా విని అధికారులకు వెంటనే ఆదేశాలు ఇవ్వడంపై స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పర్యటనలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు మరియు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

ఆలయ నిధులకు లంచం.. ఏసీబీ వలలో దేవాదాయ శాఖ ఏసీ..

రిటైర్మెంట్‌కు వారం ముందు..-రూ.25 వేల లంచం..

ఏసీబీ వలలో అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్

ఉరవకొండ,జూలై24.అక్షరటైమ్స్:- దేవాదాయ శాఖలో లంచావతారం బట్టబయలైంది. ఆలయ నిర్మాణ నిధుల విడుదల కోసం రూ.25 వేల లంచం తీసుకుంటూ దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్ శుక్రవారం ఏసీబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా చిక్కారు. ఈ ఘటన జిల్లాలో సంచలనంగా మారింది. పుట్లూరు మండలం రామలింగేపల్లి గ్రామంలోని ఆలయ నిర్మాణానికి తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్ట్ ద్వారా రూ.10 లక్షలు మంజూరయ్యాయి. తొలి విడతగా రూ.2 లక్షల నిధులు విడుదల చేసేందుకు ఆలయ కమిటీ చైర్మన్ వెంకట్రామిరెడ్డి నుంచి రూ.25 వేల లంచం డిమాండ్ చేసినట్లు సమాచారం. బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో వారి సూచన మేరకు లంచం అందజేస్తుండగా అధికారులు దాడి చేసి మల్లికార్జున ప్రసాద్‌ను నగదుతో సహా అదుపులోకి తీసుకున్నారు. అనంతరం దేవాదాయ శాఖ కార్యాలయంలో ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించి సంబంధిత రికార్డులను పరిశీలించారు. ఈ దాడులకు ఏసీబీ డీఎస్పీ ప్రసాద్ రెడ్డి, సీఐ హమీద్ ఖాన్ నాయకత్వం వహించారు. నిందితుడిపై అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ నెల 31న పదవీ విరమణ చేయనున్న మల్లికార్జున ప్రసాద్, రిటైర్మెంట్‌కు వారం రోజుల ముందే లంచం కేసులో పట్టుబడటం చర్చనీయాంశంగా మారింది.

పామిడిలో రుక్మిణి సమేత పాండురంగస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

పామిడి,జూలై24.అక్షరటైమ్స్:- స్థానిక పామిడి పట్టణంలోని రుక్మిణి సమేత పాండురంగ స్వామి ఆలయాలలో శుక్రవారం ఆషాడ మాస బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. జ్ఞానేశ్వరి (జ్ఞానేశ్వర మహారాజ్ విరచిత భగవద్గీత పోతి)గ్రంధాన్ని నూతన వస్త్రంలో ఉంచి మురళీ ఇంటి నుండీ డబ్బిదార్ ఫిర్కా ఆలయంకు, టి కె జగదీష్ ఇంటి నుండి రంగసుభే ఫిర్కా ఆలయంకు ఊరేగింపుగా బావసార క్షత్రియులు భక్తిశ్రద్ధలతో నిష్టాగరిష్టలై భజనలతో తీసుకెళ్లి ప్రతిష్టించి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యవర్గకమిటీ, యువజన కమిటీ, భజన బృందం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సరోజినీ నాయుడు మున్సిపల్ గర్ల్స్ హైస్కూల్‌లో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ (మీ్రా 4.0) కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న

ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి

రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి డాక్టర్ పత్తి హిమబిందు

గుంతకల్,జూలై24.అక్షరటైమ్స్:-(ప్రతినిధి గుమ్మనూరు హరి) : గుంతకల్ పట్టణం నందు గల ఈరోజు సరోజినీ నాయుడు మున్సిపల్ గర్ల్స్ హైస్కూల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా పేరెంట్టీచర్ మీటింగ్ (మీ్రా 4.0) కార్యక్రమం గుంతకల్లు

పట్టణంలోని సరోజినీ నాయుడు మున్సిపల్ గర్ల్స్ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయురాలి (ఎవీ) ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యా పురోగతి, హాజరు, అభ్యాస ఫలితాలు, ప్రభుత్వ విద్యా కార్యక్రమాలు, తల్లిదండ్రుల బాధ్యతలు తదితర అంశాలపై ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు వివరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంతకల్లు మండల టీడీపీ ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి , మరియు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ పత్తి హిమబిందు లి హాజరై, విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు కోసం పాఠశాల తల్లిదండ్రులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు మండల ఎం ఈ ఓలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ సభ్యులు, మాజీ కౌన్సిలర్ గుడ్ ఫిట్టింగ్ ఆంజనేయులు, 15వ వార్డు నాయకులు దబ్బర నారాయణ, వాల్మీకి కదిరప్ప, కసాపురం రామన్న, పార్టీ మరియు కూటమి నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వర్షాల కోసం బొడ్రాయికి 101 బిందెలతో జలాభిషేకం

ఉరవకొండ,జూలై24.అక్షరటైమ్స్:- వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని కోరుతూ ఉరవకొండ మండలం అమిద్యాల గ్రామంలో రైతులు, గ్రామస్థులు శుక్రవారం బొడ్రాయికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంప్రదాయ ఆచారాల ప్రకారం 101 బిందెల నీటితో బొడ్రాయికి జలాభిషేకం చేసి వరుణదేవుడిని ప్రార్థించారు. ఇటీవల వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మంచి వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షిస్తూ గ్రామస్థులు సామూహికంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ శ్రేయస్సు, రైతుల సంక్షేమం కోసం ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో యోగేష్, రాజు, రామాంజినేయులు, శీనా తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఏటా స్టోర్ డీలర్లు తూకం కాటాలకు షీల్ వేపించుకోవాలి

షీల్ లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటాం

పామిడి,జూలై24.అక్షరటైమ్స్:-మండల కేంద్రమైన పామిడి తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో శుక్రవారం ప్రభుత్వ చౌక ధాన్యపు సరఫరాదుకాణం డీలర్లు సరుకుల తూకంలో లబ్ధిదారులకు మోసాలు జరిగితే చర్యలు తప్పవని తూనికలు కొలతలశాఖ ఇన్స్పెక్టర్ వైజి శంకర్ హెచ్చరించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని నిర్ణీత కాలపరిమితి పూర్తయిన 50 ప్రభుత్వ రేషన్ షాపుల ఎలక్ట్రానిక్ మిషన్ల కాటాలకు ముద్రలు (షీల్)వేసి ఆన్లైన్ సర్టిఫికెట్ అందజేశారు. ఈ సందర్భంగా తూనికల కొలతల ఇన్స్పెక్టర్ వైజి శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వ రేషన్ షాపులు నందు సరుకుల తూకంలో వినియోగదారులను మోసం చేసిన,నిర్ధారించిన ధరల కంటే అధిక ధరలు వసూలు చేసిన కచ్చితంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు తూనికల కొలతలశాఖ సిబ్బంది డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రిలో నీట్ వ్యతిరేక ఉద్యమానికి ఏఐఎస్ఎఫ్, ఏఐఎస్బీ మద్దతు.!

విద్యాసంస్థల బంద్ విజయవంతం

ఏఐఎస్ఎఫ్, ఏఐఎస్బీ నాయకులు

తాడిపత్రి,జూలై24.అక్షరటైమ్స్:- నీట్ పరీక్షా విధానాన్ని వ్యతిరేకిస్తూ, ఢిల్లీలో నిరసన చేపట్టిన విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్‌ను ఖండిస్తూ తాడిపత్రి నియోజకవర్గంలో ఏఐఎస్ఎఫ్, ఏఐఎస్బీ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యాసంస్థల బంద్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విజయవంతమైంది. ఈ కార్యక్రమానికి విద్యాసంస్థలు బంద్‌కు సహకరించగా, విద్యార్థి సంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ నాయక్, ఏఐఎస్బీ తాడిపత్రి నియోజకవర్గ కార్యదర్శి సుకృత్ మాట్లాడుతూ.. నీట్ పరీక్ష విధానం పేద, మధ్యతరగతి విద్యార్థులకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు. విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసే విధానాలను ప్రభుత్వం పునఃసమీక్షించాలని కోరారు. ఢిల్లీలో శాంతియుతంగా ఆందోళన చేపట్టిన విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని వారు విమర్శించారు. నీట్ పరీక్షా విధానాన్ని రద్దు చేసి, విద్యార్థులందరికీ సమాన అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే, ఢిల్లీలో జరిగిన ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో జిలన్, మస్తాన్, వినోద్, బాలాజీ, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు. విద్యార్థి సంఘాల పిలుపుతో చేపట్టిన బంద్ తాడిపత్రిలో ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసింది.

ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలోమెగా పీటీఎం 4.0 ఘనంగా నిర్వహణ

ధర్మవరం,జూలై24.అక్షరటైమ్స్:- పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో మెగా పీటీఎం--4.0 కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ ప్రశాంతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారుఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కోటి లక్ష్మి వెంకటేశ్వర్లు , పల్లెం వేణుగోపాల్ , పల్లెం జనార్ధన్ , పూర్వపు విద్యార్థి సోముశేఖర్ పాల్గొని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని క్రమశిక్షణతో చదివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ప్రత్యేక కార్యక్రమంగా విద్యార్థులు తమ తల్లుల ఆశీర్వాదం తీసుకోవడం అందరినీ భావోద్వేగానికి గురిచేసింది. తదుపరి ముఖ్య అతిథులు మాట్లాడుతూవిద్యార్థి ఆధ్వర్యంలో "డ్రగ్స్ వద్దు బ్రో" అనే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి, మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై సందేశాన్ని అందించారు. తల్లుల కోసం నిర్వహించిన మ్యూజికల్ చైర్ పోటీ ఉత్సాహంగా సాగగా, విజేతలైన ముగ్గురికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

70 లక్షల అభివృద్ధి పనులు 37వ వార్డులో పూర్తి చేశాం

ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు తెలుగుదేశం పార్టీకే ఉంది గుంతకల్ మండల ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి

గుంతకల్,జూలై24.అక్షరటైమ్స్:-(ప్రతినిధి గుమ్మనూరు హరి) : గుంతకల్ పట్టణంలోని 36, 37 వార్డుల్లో గుంతకల్ మండల ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి రూ.20 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 37వ వార్డులో రూ.15 లక్షలతో, 36వ వార్డులో రూ.5 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభిస్తున్నామని తెలిపారు. అలాగే 37వ వార్డులోనే ఇప్పటివరకు సుమారు రూ.70 లక్షల విలువైన అభివృద్ధి పనులు పూర్తయ్యాయని వెల్లడించారు. ప్రజల ఆశీర్వాదంతో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ, కూటమి ప్రభుత్వం, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం నాయకత్వంలో పార్టీలకు అతీతంగా ప్రతి వార్డును సమానంగా అభివృద్ధి చేస్తోందని అన్నారు. టీడీపీ, వైసీపీ అనే తేడా లేకుండా అన్ని ప్రాంతాల్లో ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఎముఖ్యంగా 36, 37 వార్డులు విస్తీర్ణం ఎక్కువగా ఉన్న ప్రాంతాలు కావడంతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ వంటి మౌలిక వసతుల అవసరం ఎక్కువగా ఉందన్నారు. "శుభోదయం" కార్యక్రమంలో ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటికి ప్రాధాన్యతనిస్తూ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇంకా మూడేళ్ల సమయం ఉండటంతో మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, మన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆయన చొరవతో గుంతకల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు మరింత వేగంగా కొనసాగుతాయని చెప్పారు. ఇలాంటి అభివృద్ధి దిశగా పనిచేస్తున్న ప్రభుత్వం వరుసగా పదేళ్లు అధికారంలో ఉంటే ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలుస్తుందని, రాష్ట్ర రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని అన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని అందిస్తున్న ప్రభుత్వానికి, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ప్రజలు ఎల్లప్పుడూ అండగా నిలవాలని గుమ్మనూరు నారాయణస్వామి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మనూరు వెంకటేష్, కూటమి నాయకులు కార్యకర్తలు మరియు వార్డు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

ఫ్రైడే డ్రైడేతో దోమలు దూరం ఆరోగ్యం సొంతం

రాయదుర్గం,జూలై24.అక్షరటైమ్స్:- డెంగ్యూ,చికున్‌గున్యా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించేందుకు ప్రతి కుటుంబం ప్రతి శుక్రవారం "ఫ్రైడే డ్రైడే" కార్యక్రమాన్ని తప్పనిసరిగా నిర్వహించాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి సి. నాగేంద్ర ప్రసాద్ తెలిపారు.శుక్రవారం సాయంత్రం చదమ్ గొల్లలదొడ్డి గ్రామంలో నిర్వహించిన ఫ్రైడే డ్రైడే అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, దోమల నివారణలో వారానికి ఒకసారి డ్రైడే నిర్వహించడం అత్యంత ముఖ్యమని అన్నారు. ప్రతి కుటుంబం ఈ కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా అమలు చేస్తే సుమారు 90 శాతం వరకు దోమల సంతానోత్పత్తిని అరికట్టవచ్చని పేర్కొన్నారు.ఇంటి అవసరాలకు, స్నానాలకు నిల్వ చేసే శుభ్రమైన నీటిలోనే డెంగ్యూ దోమలు గుడ్లు పెడతాయని తెలిపారు. అందువల్ల వారానికి ఒకసారి ఇంట్లోని నీటి డ్రమ్‌లు, బిందెలు, సిమెంట్ తొట్టెలు, కూలర్ ట్రేలు, ఫ్రిజ్ ట్రేలు, పూల కుండీలు, పాత టైర్లు, టెంకాయ చిప్పలు తదితర నీరు నిల్వ ఉండే వస్తువులలోని నీటిని పూర్తిగా తొలగించి, బ్రష్‌తో గట్టిగా రుద్ది శుభ్రం చేసి, శుభ్రమైన నీటితో కడిగి, కనీసం అరగంట ఎండలో ఆరబెట్టాలని సూచించారు. నీటిని ఖాళీ చేయడం మాత్రమే కాకుండా, పాత్రల లోపలి గోడలకు అంటుకున్న డెంగ్యూ దోమల గుడ్లను తొలగించేందుకు బ్రష్‌తో గట్టిగా రుద్దడం అత్యంత అవసరమని తెలిపారు. ప్రతి కుటుంబం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా పాటిస్తే డెంగ్యూ వ్యాప్తిని సమర్థవంతంగా అరికట్టవచ్చని, ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. "ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే... దోమలు లేని గ్రామం జ్వరాలు లేని గ్రామం" అనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసులు,ఆశా కార్యకర్తలు వరలక్ష్మి, హరీఫా మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

విద్యతోనే సమాజ అభివృద్ధి సాధ్యం ఎంపీడీవో వెంకటేశ్వర్లు

విద్యాభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం నిరంతర కృషి : క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి

ధర్మవరం,జులై24.అక్షరటైమ్స్:- విద్యతోనే సమాజ అభివృద్ధి సాధ్యమని, విద్యాభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఎంపీడీవో వెంకటేశ్వర్లు క్లస్టర్ఇంచార్జ్ మహేష్ చౌదరి తెలిపారు. వారు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కస్తూర్బా గాంధీ బాలికల కళాశాల నందు మెగా మెగా పేరెంట్ 4.శీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన చంద్రకళ మాట్లాడుతూ... కస్తూరిబా గాంధీ పాఠశాలలు పేద విద్యార్థినిలకు సరస్వతి నిలయాలుగా మారి పేద విద్యార్థులకు వరంగా మారాయని తెలిపారు. కేజీబీవీ పాఠశాల నందు ఉన్నటువంటి వివిధ సమస్యలను అధికారులు నాయకులు తీసుకురాగా... స్పందించిన నాయకులు, అధికారులు వెంటనే జెసిబి తో కళాశాల చుట్టూ ఉన్నటువంటి కంపచెట్టు తొలగించే కార్యక్రమం చేపట్టారు.... ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా హాజరైన మహేష్ చౌదరి , ఎంపీడీవో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.కూటమి ప్రభుత్వం విద్యారంగం అభివృద్ధి కోసం విశేషమైన కృషి జరుగుతూ.... మానవ వనరుల అభివృద్ధి కొరకు కూటమి ప్రభుత్వం ఎంతైనా ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉందని తెలియజేశారు. తల్లికి వందనం రూపంలో రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులు తల్లిదండ్రులకు వారి అకౌంట్లో నగదు జమ చేయడం జరిగింది అని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాల లు ప్రైవేట్ పాఠశాలలకు ఏ స్థాయిలో తీసుకోకుండా విద్యారంగంలో రాణిస్తున్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ చంద్రకళ, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ శ్రీమతి యాస్మిన్ ,కళాశాల సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి మురళి, సింగల్ విండో ప్రెసిడెంట్ రామాంజనేయులు, నాయకులు గొట్లూరు శ్రీనివాసులు, లక్ష్మన్న, విజయ సారథి, ఏలుకుంట్ల రమణ,అదెప్ప, కాటమయ్య, నరసింహులు ,నరేష్, పోతలయ్య మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నీట్ పేపర్ లీకేజ్ కు కారణమైన కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దిష్టిబొమ్మ దగ్ధం

ధర్మవరం,జులై24.అక్షరటైమ్స్:- నీట్ పేపర్ లీకేజీకి వ్యతిరేకిస్తూ జరిగే బంద్ ను స్వచ్ఛందంగా ప్రైవేట్ విద్యాసంస్థలు బందు ప్రకటిస్తే ప్రభుత్వ విద్యాసంస్థలు మాత్రం పోలీసులను కాపలా పెట్టుకుని. బంద్ ను అడ్డుకోవడం దుర్మార్గం అని ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్యూ, ఎన్ ఎస్ యు ఐ, పి ఆర్ ఎస్ వైఎఫ్ , ఏపీ ఎస్ ఎఫ్ నాయకులు తీవ్రంగా ఖండించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థుల ఆత్మహత్యలకు నిరసనగా రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛందంగా బంద్ ప్రకటించాల్సింది పోయి బిజేపీ కి వత్తాసు పలుకుతున్న రాష్ట్ర ప్రభుత్వం రానున్న స్థానిక ఎన్నికలో కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నామాల నాగార్జున, ఏఐఎస్యూ కనుమ దామోదర్,ఏపీఎస్ఎఫ్ బండి శివ, ఎన్ ఎస్ యు ఐ చైతన్య, పి ఆర్ ఎస్ వై ఎఫ్ సాయినాథ్ రెడ్డి మద్దతు సంఘీభావంగా జన విజ్ఞానవేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఆది శేషు , కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ నాయకులు తుంపర్తి పరమేష్ తెలిపారు అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజ్ పై శాంతియుతంగా బంద్ నిర్వహించిన విద్యార్థి సంఘాలపై మన రాష్ట్రంలో అక్రమ అరెస్టులు చేయడం దారుణం అదేవిధంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ధర్మవరం పట్టణంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసనగా కేంద్ర విద్యా శాఖ మంత్రి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు శ్రీనాథ్ అమన్ గోవర్ధన్ సాయి అఖిల్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

విద్యా విలువలు పెంపొందించుకోవాలి

ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎమ్. వనిత వాణి

ధర్మవరం,జులై24.అక్షరటైమ్స్:- ప్రతీ విద్యార్థినీ తమ తమ బాధ్యత మరువరాదనీ విద్యా విలువలు పెంపొందించుకోవాలని ధర్మవరం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎమ్. వనిత వాణి పేర్కొన్నారు.కళాశాలలో మెగా పేరెంట్స్ ప్రత్యేక సమావేశం లో ఆమె విద్యార్థినిల నుద్దేశించి మాట్లాడుతూ తల్లి తండ్రులు మీపై ఎంతో ఆశ పెట్టుకుని చదివిస్తున్నారని వారి ఆశలు ఆశయాలు నిజం చేయాలి అంటే నేటి సమాజం లో టీవీ, సెల్ ఫోన్ లకు దూరం గ్గc ఉండాలన్నారు. సెల్ ఫోన్ ద్వారా విజ్ఞాన విషయాలు తెలుసుకోవాలి తప్ప అసభ్య యాప్ లకు దూరంగా ఉండాలని తెలిపారు.చక్కగా చదువుకుని విజన్ విజ్ఞాన బాట లో నడవాలన్నారు. శ్రద్ధ గ్గc చదివితే సాధించలేనిది ఏదీ లేదన్నారు. పేరెంట్స్ సలహాలు సూచనలు స్వీకరించడం జరిగింది అని తెలిపారు. ఉన్నత భావాలతో ఇంటర్ విద్యార్థినీ లు ముందుకు సాగి పోవాలన్నారు.పెద్దలను గురువులను గౌరవించాలన్నారు. మంచి అలవాట్లతో స్వచ్ఛ భారత్ సంకల్పం తో విజయాలు సాధించి విద్యా రంగంలో గొప్ప పేరు తీసుకు రావాలి అన్నారు. ప్రభుత్వం ఇంటర్ విద్య కు కూడా తల్లికి వందనం పథకం కొనసాగించడం విశేషం అన్నారు. అందుకే ఈ ప్రభుత్వం ప్రోత్సాహం విద్య ను అందరూ సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు.ఈ కార్యక్రమం లో కళాశాల కమిటీ తరుపున బండి వేణుగోపాల్, పల్లెం వేణుగోపాల్ మరియూ బీసీ వెలి ఫేర్ ఆఫీసర్ సుబ్రహ్మణ్యం విద్యార్థిణి ల తల్లులు కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

సర్కారు పాఠశాలల్లో నే నాణ్యమైన విద్య అసిస్టెంట్ డైరెక్టర్ వినయ్ మోహన్

ధర్మవరం,జులై24.అక్షరటైమ్స్:- సర్కారు బడుల్లో నే జీవన నైపుణ్యాలతో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతోంది అని సత్య సాయి జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా బిఎస్సార్ బాలుర ఉన్నత పాఠశాల లో ప్రధానోపాధ్యురాలు మేరీ వరకుమారి అధ్యక్షతన జరిగిన మెగా పీటీఎం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వేల కోట్లు వెచ్చించి పేద పిల్లల చదువు కోసం కృషి చేస్తుందని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం, విద్యార్థి కిట్లు, తల్లికి వందనం కింద తల్లి ఖాతా లో డబ్బులు జమ అయ్యాయని తెలిపారు.తల్లి తండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడికి పంపి వారి మంచి భవిష్యత్ కు తమ వంతు కృషి చేయాలని కోరారు. పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రెడ్డెప్ప మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. విద్యార్థులు క్రమ శిక్షణ తో పాటు మెరుగైన విద్యను అభ్యసించాలని సూచించారు. మండల విద్యాధికారి గోపాల్ నాయక్ మాట్లాడుతూ పట్టణంలోనే బిఎస్సార్ పాఠశాల కు మంచి పేరు ప్రతిష్టలు ఉన్నాయని , ఆలాంటి పాఠశాలకు తల్లిదండ్రులు సహకరించి తమ పిల్లల భవిష్యత్తు కోసం పాటుపడాలని కోరారు. తదనంతరం ఏ డి, ఎంఈఓ,పోలీస్ సిబ్బంది కలసి పాఠశాల బయట విద్యార్థులుకు మత్తు మందు పదార్థాలను అమ్మే దుకాణాలను తనిఖీ వారికి గట్టిగా హెచ్చరించడం జరిగింది. ఈ కార్య క్రమంలో పాఠశాల కమిటీ అధ్యక్షుడు రత్నమయ్య, తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు

కూటమి ప్రభుత్వంలో విద్యావ్యవస్థలో విశేష సంస్కరణలు..

మెగా పిటిఎం నిర్వహణ చారిత్రాత్మకం..

జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి, ఐడిసి డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్

అనంతపురం,జూలై24.అక్షరటైమ్స్: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యావ్యవస్థలో విశేష సంస్కరణలను అమలు చేస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తోందని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం నల్లమడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశానికి ముఖ్య అతిథులుగా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, పుట్టపర్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పత్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ... ఏ ఒక్క విద్యార్థి విద్యకు దూరం కాకూడదన్న సంకల్పంతో కూటమి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ కు దీటుగా నిర్వహిస్తోందన్నారు. రుచికరమైన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకంతో పాటు ఉచితంగా పుస్తకాలు బ్యాగులు బూట్లు అందించడంతోపాటు ఇంటిలో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమంది విద్యార్థులకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేయడం చారిత్రాత్మకమని పత్తి చంద్రశేఖర్ అన్నారు. కార్యక్రమంలో డీఈఓ కిష్టప్ప, పుట్టపర్తి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పూల గోవర్ధన్, నల్లమడ మండల అధ్యక్షులు మహేష్, పుట్టపర్తి ఐటీ వింగ్ అధ్యక్షుడు విష్ణువర్ధన్, విద్యాశాఖ అధికారులు, పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆత్మకూరు బీసీ హాస్టల్లో సమస్యలపై స్పందించిన పరిటాల సునీత

శానిటేషన్, తాగునీటి సమస్యలకు తక్షణ పరిష్కారం

23లక్షలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్న ఎమ్మెల్యే సునీత

అనంతపురం, జూలై 24. అక్షరటైమ్స్:- ఆత్మకూరు మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహంలో నెలకొన్న సమస్యలపై ఎమ్మెల్యే పరిటాల సునీత స్పందించారు. శుక్రవారం మెగా పీటీఎం కార్యక్రమం అనంతరం ఆమె నేరుగా బాలుర వసతి గృహానికి వెళ్లారు. అక్కడున్న పరిస్థితులను పరిశీలించారు. వసతి గృహంలో మంచాలు ఉన్నా వాటిని ఉపయోగించకపోవడం, అలాగే విద్యార్థులు ఎందుకు కింద పడుకుంటున్నారన్న అంశాలను తెలుసుకున్నారు. ఒకే మంచంలో పైన కింద ఇద్దరు పడుకునేలా ఉండటం, అవి ఫ్యాన్ కు తగిలేలా ఉన్నాయని అక్కడి వార్డెన్లు ఇతర సిబ్బంది తెలిపారు. గతంలో మంచాలు వేశామని.. ఫ్యాన్ లు పిల్లలకు తగిలి పిల్లలు గాయపడుతున్న కారణంగా వాటిని వేరే హాస్టల్ కు పంపినట్టు వివరించారు. అలాగే శానిటేషన్, త్రాగునీటి సమస్య గురించి కూడా ఆరా తీశారు. వెంటనే ఎంపీడీఓ, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్, పంచాయతీ సెక్రెటరీతో చర్చించి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. టాయిలెట్స్ ప్రతి రోజు శుభ్రం చేయించాలని.. తాగునీటి సమస్య ఎప్పుడు ఉన్నా వెంటనే అధికారులకు తెలియజేయాలని సూచించారు. హాస్టల్ ప్రహరీ గోడ వెలుపలి వైపు ఉన్న పేడ ఎరువు దిబ్బలను ఆమె గమనించారు. తక్షణమే వాటిని అక్కడి నుంచి తొలగించేలా యజమానులకు చెప్పాలని ఆదేశించారు. ప్రస్తుతం వసతి గృహంలో 23లక్షలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని.. ఇంకా 9లక్షల నిధులు కూడా ఉన్నాయన్నారు. వసతి గృహంలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూస్తామని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

ఫేక్ ప్రచారాలతో ప్రజలను నమ్మించాలని చూడడం అవివేకం: టిడిపి నాయకులు సందా రాఘవ

ఆడలేక మద్దెల ఓడు" అన్నట్టుంది వైసిపి కథ

చేనేతలకు ద్రోహం చేసింది వైసిపి నే

వైసీపీ ది కపట ప్రేమ

ధర్మవరం,జులై24.అక్షరటైమ్స్:- ఫేకు ప్రచారాలతో వైఎస్ఆర్సిపి చేస్తున్న వాటిని ప్రజలు నమ్మించాలని చూడడం అవివేకమని టిడిపి నాయకులు తెలిపారు.వారు మాట్లాడుతూ జూలై 23 వ తేదీన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బైక్ ర్యాలీ నిర్వహించి చేనేతలకు మేమే ఒరగబెట్టం అని ఉత్తర కుమార్ ప్రగల్భాలు పలికిన వైసీపీ నాయకుల తీరుపై తెదేపా నేతలు ఘాటుగా స్పందించారు. ధర్మవరం పట్టణం గాంధీనగర్ సర్కిల్లో గల తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో తెదేపా నేతలు,తెదేపా చేనేత ప్రముఖులు పత్రికా సమావేశం నిర్వహించారు.నిర్వహించిన పత్రికా సమావేశంలో తెదేపా నేతలు మాట్లాడుతూ నిన్నటి రోజున బైక్ ర్యాలీలో చేనేతలు పాల్గొనకపోవడంతో ప్రస్టేషన్కు గురైన వైసిపి నాయకులు నూరు కోట్లతో చేనేత క్లస్టర్ ధర్మవరం కు తెస్తే పరిటాల సునీతమ్మ అడ్డుకున్నారని చెప్పడం అనైతికమని తెలిపారు. అసలు ధర్మవరంకు చేనేత క్లస్టర్ తెస్తే సునితమ్మ అడ్డుకోవడం ఏంటని తెదేపా నాయకులు తీవ్రస్థాయిలో వైసిపి పై ధ్వజమెత్తారు.అసలు ధర్మవరం నియోజకవర్గంలో వేల ఎకరాలు అసైన్డ్ భూములు,ప్రభుత్వ రిజర్వ్ స్థలాలు ఉంటే పక్క నియోజకవర్గమైన రాప్తాడులో భూసేకరణ చేయడం ఏంటని, చేనేతలు మొత్తం ధర్మవరం పట్టణంలో ఉంటే, రాప్తాడు నియోజకవర్గం లో చేనేత క్లస్టర్ ను సునీతమ్మ అడ్డుకుందని చెప్పడం వైసీపీ నాయకుల కథ "ఆడలేక మద్దెల ఓడు" అన్నట్టుందని తెదేపా నాయకులు ఎద్దేవా చేశారు.2009-14 మధ్య కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది అన్న మాట మరిచిపోయి,పరిటాల సునీతమ్మ అడ్డుకుందనడం వారి అవివేకానికి అసమర్థతకు నిదర్శమని తెదేపా నాయకులు పేర్కొన్నారు. చేనేతలకు అప్పటికి ఇప్పటికీ ఎప్పటికీ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని అందులో భాగంగానే చేనేత మగ్గాలకు 200 యూనిట్లు మర మగ్గాలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్న విషయం వైసిపి నేతలు గ్రహించాలని తెదేపా నేతలు పేర్కొన్నారు. వైసీపీ నాయకులు చేనేతలపై కురిపిస్తున్న ప్రేమ అంతా కపట ప్రేమగా తెలుగుదేశం పార్టీ సందా రాఘవ చింతలపల్లి మహేష్ చౌదరి పని కుమార్ పరిసె సుధాకర్ చింతపులుసు పెద్దన్న జింకా పురుషోత్తం కేసుగాల్ల శ్రీనివాసులు నాయకులు వర్ణించారు. ఇప్పటికైనా అవాస్తవాలు మానుకొని ప్రజలలో మంచి పేరు తెచ్చుకునే కార్యక్రమాలు చేయాలని వారు హితో పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బత్తలపల్లి ఎంజేపీ పాఠశాలలో ఘనంగా మెగా పేరెంట్స్--టీచర్స్ మీటింగ్

ఎంజేపీ రెసిడెన్షియల్ పాఠశాలలో విజయవంతంగా

మెగా పీటీమ్ నిర్వహణ

విద్యార్థులకు విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీ

ఎంజేపీ విద్యార్థులకు ట్రంక్ బాక్స్, ట్రాక్‌సూట్, ఐఐటీ

మెటీరియల్ పంపిణీ

విద్యార్థుల భవిష్యత్తే మా ప్రభుత్వ ధ్యేయం

చదివే ప్రతి బిడ్డకు అండగా ఎన్డీఏ ప్రభుత్వం

విద్యతో సాధికారత.. సంక్షేమంతో విజయపథం

ఎంజేపీ విద్యార్థినుల

వసతి సమస్యకు శాశ్వత పరిష్కారం

అదనపు గదులు నిర్మిస్తాం: హరీష్ బాబు

ధర్మవరం,జూలై24.అక్షరటైమ్స్:- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్--టీచర్స్ మీటింగ్ (గ్రావీ) కార్యక్రమంలో భాగంగా ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లిలోని మహాత్మా జ్యోతిబా పూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ నివాస విద్యాలయం (వీజ్రీూూదీజఔ= ౨ఎ్ఫ్ఫశీశీశ్రీ) లో నిర్వహించిన కార్యక్రమానికి మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హరీష్ బాబు మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వం సమష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల విద్యా ప్రగతి, క్రమశిక్షణ, నైపుణ్యాభివృద్ధి, ఉన్నత లక్ష్యాల సాధనలో తల్లిదండ్రుల భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొన్నారు. ధర్మవరం నియోజకవర్గంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ గారి నాయకత్వంలో విద్యారంగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతున్నాయని హరీష్ బాబు వివరించారు. విద్యార్థుల ఉన్నత లక్ష్యాల సాధన కోసం రూ.1.40 కోట్ల వ్యయంతో లక్ష్యయ్య ఐఏఎస్ అకాడమీ ద్వారా ధర్మవరం నియోజకవర్గానికి చెందిన 25 మంది యువతకు ఉచిత సివిల్స్ శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే రూ.2.60 లక్షల వ్యయంతో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న 2,087 మంది పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ఫీజులు పూర్తిగా చెల్లించి, ఆర్థిక ఇబ్బందులు విద్యకు అడ్డంకిగా మారకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుందని పేర్కొన్నారు. అదేవిధంగా రూ.98 లక్షల వ్యయంతో 2,087 మంది ప్రభుత్వ పాఠశాలల పదో తరగతి విద్యార్థులకు ఉచిత సైకిళ్లు పంపిణీ చేయడం ద్వారా వారి విద్యాభ్యాసం మరింత సులభతరం చేశామని చెప్పారు. విద్యార్థులు దూరప్రాంతాల నుంచి పాఠశాలకు సులభంగా చేరుకునేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి కూడా పెద్దపీట వేస్తున్నామని పేర్కొంటూ, రూ.35 లక్షల వ్యయంతో ఐదు ప్రభుత్వ పాఠశాలల్లో ఒక్కోటి రూ.7 లక్షల చొప్పున ఆధునిక మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేశామని తెలిపారు. పరిశుభ్రమైన వాతావరణంలో విద్యార్థులు చదువుకునే అవకాశాలను ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. గ్రామీణ ప్రాంత యువత ఉపాధి అవకాశాలను దృష్టిలో ఉంచుకుని రూ.6.75 లక్షల వ్యయంతో 12 మంది యువతీయువకులకు ఉచిత బ్యాంకింగ్ కోచింగ్‌తో పాటు వసతి సౌకర్యం కల్పించి, బ్యాంకింగ్ రంగంలో ఉద్యోగాలు సాధించేలా నాణ్యమైన శిక్షణ అందించామని హరీష్ బాబు వివరించారు. అలాగే ధర్మవరం బీఎస్ఆర్ ప్రభుత్వ బాలికల పాఠశాల నుంచి ఐఐఐటీలకు ఎంపికైన 18 మంది విద్యార్థినుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక చొరవతో, సంస్కృతి సేవ సమితి సహకారంతో, హైదరాబాద్‌కు చెందిన అభిరామ్ ఐఏఎస్ అకాడమీ ద్వారా వారికి పూర్తిగా ఉచితంగా యూపీఎస్సీ (ఐఏఎస్/ఐపీఎస్) ఫౌండేషన్ కోచింగ్ అందించే ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ విద్యార్థినులు హాస్టల్‌లో గదుల కొరత కారణంగా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని మంత్రి సత్యకుమార్ యాదవ్, ప్రత్యేకంగా గుర్తించారని, వారి చదువుకు ఎలాంటి ఆటంకం కలగకుండా అదనపు గదుల నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుని, వసతి సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. విద్యార్థినులు ప్రశాంతమైన, సురక్షితమైన వాతావరణంలో ఉండి ఉన్నత విద్యను అభ్యసించేలా అన్ని సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని అన్నారు. కార్యక్రమం అనంతరం ప్రభుత్వం అమలు చేస్తున్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర (కిట్) ద్వారా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్కూల్ యూనిఫాం, స్కూల్ బెల్ట్, షూస్, నోట్‌బుక్స్, పాఠ్యపుస్తకాలు, స్కూల్ బ్యాగ్, డిక్షనరీ వంటి విద్యా సామగ్రిని ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఎంజేపీ సొసైటీ ఆధ్వర్యంలోని రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో ట్రంక్ బాక్స్, ట్రాక్‌సూట్, బ్రిడ్జ్ కోర్స్ పుస్తకాలు, ఐఐటీ ఫౌండేషన్ మెటీరియల్ వంటి అవసరమైన వస్తువులను కూడా విద్యార్థులకు అందజేస్తూ, వారికి మెరుగైన విద్యా వాతావరణాన్ని కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ౨విద్యార్థుల కలలను సాకారం చేయడం, ప్రభుత్వ పాఠశాలలను నాణ్యమైన విద్యకు కేంద్రాలుగా తీర్చిదిద్దడం, ప్రతి విద్యార్థికి సమాన అవకాశాలు కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని హరీష్ బాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి గోపాల్ నాయక్, పాఠశాల ప్రిన్సిపాల్ మాధవి, బత్తలపల్లి జెడ్పిటిసి కోటి సుధా, బిజెపి మండల అధ్యక్షులు ఆకులేటి భాస్కర్, మల్లికార్జున, పాఠశాల వైస్ చైర్మన్ లక్ష్మీదేవి, బత్తలపల్లి పంచాయతీ కార్యదర్శి గంగరత్న, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ సూల్స్ ని తలపించేలా ప్రభుత్వ బడులు

విద్యా వ్యవస్థలో మార్పులకు ఇదే నిదర్శనం..

ఎమ్మెల్యే దగ్గుపాటి

శారదా మున్సిపల్ బాలకల ఉన్నత పాఠశాలలో

మెగా పీటీఎం కార్యక్రమం

విద్యార్థులు, తల్లిదండ్రులతో

ఆటల పోటీలు, సహపంక్తి భోజనం

విద్యా వ్యవస్థను జగన్

రెడ్డి భ్రష్టు పట్టించారన్న ఎమ్మెల్యే

తల్లికి వందనంతో ప్రతి విద్యార్థి ఇంట ఆనందం

కనిపిస్తోందన్న ఎమ్మెల్యే

అనంతపురం,జూలై24.అక్షరటైమ్స్:- కార్పొరేట్ సూల్స్ ని తలపించేలా ప్రభుత్వ బడులు కనిపిస్తున్నాయని.. విద్యా వ్యవస్థలో మార్పులకు ఇదే నిదర్శనమని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరంలోని శారదా మున్సిపల్ బాలకల ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పీటీఎం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డిఇఓ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ జస్వంత్ రావులు ఎంఈవో, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు, వారి తల్లితండ్రులు పాల్గొన్నారు. ముందుగా విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం పూజా కార్యక్రమాలు చేశారు. పాఠశాలను మొత్తం పరిశీలించారు. ఆ తర్వాత విద్యార్థులు, తల్లిదండ్రులతో మాట్లాడి పాఠశాలలో విద్యాబోధన, సౌకర్యాలు, తల్లికి వందనం పథకాల గురించి ఎమ్మెల్యే దగ్గుపాటి ఆరా తీశారు. పాఠశాలల్లో సౌకర్యాలపై తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలిసి ఆటల పోటీల్లో పాల్గొంటూ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఉత్సాహంగా కనిపించారు. విద్యార్థుల వైపు ఎమ్మెల్యే, ఇంకో వైపు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పోటా పోటీగా టగ్ ఆఫ్ వార్ అన్నారు. విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించారు. పిల్లలు, తల్లిదండ్రులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ పేరెంట్స్ మీటింగ్ అంటే కార్పొరేట్ బడుల్లోనే చూసే వారమని.. కానీ నేడుప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటివి నిర్వహిస్తున్నారన్నారు. గతంలో పిల్లల పుస్తకాలు, బెల్టులపై కూడా జగన్ బొమ్మలు కనిపించేవని.. ఉపాధ్యాయులను వైన్ షాపులు, బాత్ రూంల వద్ద ఉంచి.. విద్యా వ్యవస్థను జగన్ రెడ్డి భ్రష్టు పట్టించారన్నారు. అలాంటి శాఖను మంత్రి నారా లోకేష్ తీసుకుని ఉన్నతంగా తీర్చిదిద్దారన్నారు. ఏ పాఠశాలలో చూసిన పండుగ వాతవారణం కనిపిస్తోందన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థల నుంచి ప్రభుత్వ బడుల్లో చేరుతున్నారన్నారు. ఇంట్లో ఎంత మంది ఉన్నా తల్లికి వందనం 15వేలు చొప్పున అందజేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. రాష్ట్రంలో 67లక్షల మందికి పైగా విద్యార్థులకు రూ.10120కోట్లు అందజేశారన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలోని 49,489 విద్యార్థులకు 65కోట్ల రూపాయలు అందిందన్నారు. ఒకే ఇంట్లో నలుగురు పిల్లలు ఉన్నా అందరికీ తల్లికి వందనం అందిందని.. ఈ రోజు ప్రతి విద్యార్థి ఇంటా పండుగ వాతావరణం కనిపిస్తోందన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గ తరుపున సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, టిడిపి నాయకులు చరిత, దలవాయి రమాదేవి, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పి ఎల్ ఎన్ మూర్తి, ఎంఈవోలు వెంకటస్వామి, సరితా రాణి, శివాలయం ఆలయం కమిటీ చైర్మన్ నరేంద్ర చౌదరి, పాఠశాల హెచ్ఎం సుష్మలత, పేరెంట్స్ కమిటీ చైర్మన్ మీనాక్షి, త్రీ టౌన్ సిఐ కౌలుట్లయ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఈ చిత్రంలో దాగిన 9 జంతువులు కనిపెడితే మీ చూపు డేగ చూపే.. 90 శాతం మంది ఫెయిల్

మన దృష్టికి, మెదడుకు పని కల్పించే ఆప్టికల్ ఇల్యూషన్లు, బ్రెయిన్ టీజర్లు తరచుగా సోషల్ మీడియాలో వైరల్ అవుతూ ఉంటాయి. అలాంటి పజిల్స్ పరిష్కరించడం కష్టమే అయినప్పటికీ.. ఈ సవాళ్లను ఎదుర్కోవడంలో ఆనందం భిన్నంగా ఉంటుంది. ఇప్పుడు చాలా కష్టమైన ఆప్టికల్ ఇల్యూషన్ చిత్రం ఒకటి వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో ఎన్ని జంతువులు ఉన్నాయో మీరు గుర్తించాలి. కొంతమందికి గమ్మత్తైన పజిల్స్ ను పరిష్కరించడంలో అమితమైన ఆసక్తి.. వాటిని చూస్తూ.. జవాబుని తెలుసుకునే ప్రయత్నంలో ఎంత సమయం గడిచిపోయిందో కూడా తెలియదు. చాలా మంది ఇలాంటి ఆప్టికల్ ఇల్యూషన్ పజిల్స్‌ను పరిష్కరించడానికి ఆసక్తి చూపుతారు. అయితే కొన్ని చిత్రాలను చూసిన వెంటనే సమాధానం కనుగొనడం కష్టం కావచ్చు. భ్రమలో చిక్కుకున్న సమాధానం కోసం ఎన్నిసార్లు ప్రయత్నించినా, సరైన సమాధానం దొరకదు. ఇప్పుడు కూడా ఇలాంటి గమ్మత్తైన ఆప్టికల్ ఇల్యూషన్ చిత్రం వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో దాగి ఉన్న తొమ్మిది జంతువులను కనిపెట్టాలనే సవాలు ఇవ్వబడింది. మీరు ఈ పజిల్‌ను పరిష్కరించడానికి సిద్ధంగా ఉంటే ఒక్కసారి చిత్రాన్ని పరిశీలన శక్తితో చూడండి.

ఈ చిత్రంలో ఏముంది?

X U²Ô @InterstingSTEM ద్వారా షేర్ చేయబడిన ఈ ఆప్టికల్ ఇల్యూషన్ చిత్రం పరిశీలన నైపుణ్యానికి పరీక్ష. ఈ చిత్రం "ఇది ఒక క్లాసిక్ బ్రెయిన్ టీజర్. మీరు ఎన్ని జంతువులను చూస్తున్నారో సమాధానం చెప్పండి అనే శీర్షికతో షేర్ చేశారు. ఈ చిత్రాన్ని చూసి అందులో ఎన్ని జంతువులు ఉన్నాయో చెప్పుకొండి చూద్దాం." ఈ చిత్రంలోని జంతువులూ ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయి. దీంతో పజిల్‌ను మరింత క్లిష్టతరం చేస్తుంది. దృష్టిని చిత్రంపై కేంద్రీకరించి సరైన సమాధానాన్ని ఊహించడానికి ప్రయత్నించండి. అయితే ఈ పజిల్‌ను పరిష్కరించడానికి సమయ పరిమితి లేదు.

ఈనెల 27 నుంచి అంతా ప్రజా క్షేత్రంలో ఉండాలి

రెండేళ్ల అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజల్లోకి తీసుకెళ్లాలి

పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన

క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్, పార్టీ నేతల సమావేశాలు

ప్రజల సమస్యలను సీరియస్ గా తీసుకోవాలని అధికారులకు సూచన

అనంతపురం,జూలై24.అక్షరటైమ్స్:- రెండేళ్లలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. శుక్రవారం అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో పార్టీ ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల కన్వీనర్లు, క్లస్టర్ ఇన్ ఛార్జిలు, ప్రధాన కార్యదర్శులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. నియోజకవర్గ స్థాయిలో ఉన్న ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ పరంగా చేపట్టవలసిన అంశాలపై చర్చించి, అవసరమైన తీర్మానాలు చేసి మై టీడీపీ యాప్ లో అప్లోడ్ చేశారు. సోమరవాండ్లపల్లి రిజర్వాయర్ పనులు, అలాగే పేరూరు పరిటాల రవీంద్ర సాగునీటి పథకం కాలువకు భూములిచ్చిన రైతులకు పరిహారం, రాప్తాడు సమీపంలో రేమాండ్స్ పరిశ్రమ, నడిమివంకకు రక్షణ గోడ నిర్మాణం, ఆత్మకూరు, అనంతపురం రూరల్ మండలాల్లో తహసీల్దార్ కార్యాలయాల నిర్మాణాలు, హౌసింగ్ నిర్మాణంలో రాక్రీట్ సంస్థ అక్రమాలపై విచారణ వేగవంతం చేయడం, చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి మండలాలలో సోలార్, పవన విద్యుత్ పరిశ్రమలు నెలకొల్పే అంశం, దాదులూరు సమీపంలోని వెయ్యి ఎకరాల ప్రభుత్వ భూముల్లో పరిశ్రమలు నెలకొల్పడం, రామగిరి బంగారు గనులను తెరిపించడం వంటివి ప్రధానంగా ఉన్నాయన్నారు. వీటితో గ్రామాల్లో చేపట్టాల్సిన అంశాల గురించి తీర్మాణాలు చేసి రాష్ట్ర పార్టీకి పంపినట్టు వివరించారు. అలాగే ఈనెల 27వ తేదీ నుంచి నిర్వహించే రెండేళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమం ఇంటింటి ప్రచార కార్యక్రమం గురించి ప్రదానంగా చర్చించారు. బూత్ లెవర్ ఏజెంట్లు, కార్యకర్తల దగ్గర నుంచి నా వరకు ప్రతి ఒక్కరూ 27వ తేది ఇంటింటా ప్రచారం నిర్వహించాలన్నారు. ఉదయం 7:30గంటల నుంచి రాత్రి 9.00గంటల వరకు రోజుకు 30కుటుంబాలను కలుసుకుని రెండేళ్లలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించాలని సూచించారు. ఇంటి సభ్యులకు కరపత్రాన్ని అందిస్తూ ఫోటో తీసి యాప్ లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాల్గొనాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు....

ప్రజా సమస్యల్ని సీరియస్ గా తీసుకోండి.. ఎమ్మెల్యే సునీత

ప్రజల నుంచి వచ్చిన అర్జీల పరిష్కారంలో అధికారులు ప్రత్యేకంగా చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. శుక్రవారం తన క్యాంప్ కార్యాలయంలో ఆమె ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వారితో ఓపిగ్గా మాట్లాడుతూ సమస్యలు తెలుసుకున్నారు. కొన్ని సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆమె అధికారులకు సూచించారు. మరికొన్నింటిని నిర్ణీత గడువులోగా పరిష్కారమయ్యేలా చొరవ చూపాలన్నారు. అర్జీల్లో ప్రధానంగా రెవెన్యూ, హౌసింగ్, పింఛన్లు, విద్యుత్ తో పాటు పలు అంశాలు ఉన్నాయి. ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని.. ఎక్కడైనా వాటి పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు కూడా తీసుకుంటున్నట్టు ఎమ్మెల్యే సునీత వివరించారు.

శరీరంలో అధికంగా ఉన్న కొవ్వు కరగాలంటే.. రోజూ వీటిని తీసుకోండి.. త్వరగా ఫలితం వస్తుంది..!



శరీరంలో అధికంగా కొవ్వు చేరడం అనే సమస్య ప్రస్తుతం చాలా మందిని ఇబ్బందులకు గురి చేస్తోంది. ఇందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. నూనె పదార్థాలు లేదా జంక్ ఫుడ్‌ను అధికంగా తినడం, మద్యం ఎక్కువగా సేవించడం, శారీరక శ్రమ లేకపోవడం, అతిగా తినడం లేదా ఆలస్యంగా తినడం, రాత్రి పూట సరిగ్గా నిద్రించకపోవడం వంటి అనేక కారణాల వల్ల చాలా మందికి శరీరంలో కొవ్వు అధికంగా చేరుతోంది. దీని వల్ల దీర్ఘకాలంలో అధికంగా బరువు పెరగడంతోపాటు టైప్ 2 డయాబెటిస్ వంటి వ్యాధులు కూడా వస్తున్నాయి. అలాగే రక్త నాళాల్లో కొవ్వు అధికంగా చేరి కొలెస్ట్రాల్, గుండె జబ్బులు కూడా వస్తున్నాయి. కనుక శరీరంలో అధికంగా చేరిన కొవ్వును తగ్గించుకోవాల్సిన అవసరం ఏర్పడుతోంది. అయితే కొవ్వును తగ్గించుకునేందుకు రోజూ వ్యాయామం చేయాల్సి ఉంటుంది. అలాగే ఆహారంలో పలు మార్పులు చేసుకుంటే ఈ సమస్య నుంచి సులభంగా బయట పడవచ్చు.

బీన్స్, ఓట్స్..

శరీరంలోని కొవ్వును కరిగించడంలో బీన్స్ ఎంతగానో సహాయం చేస్తాయి. రోజూ వీటిని ఒక కప్పు మోతాదులో ఉడకబెట్టి తింటుంటే ఫలితం ఉంటుంది. బీన్స్‌ను తినడం వల్ల జీర్ణవ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది కొవ్వును కరిగించేందుకు సహాయం చేస్తుంది. బీన్స్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. దీని వల్ల కూడా కొవ్వును కరిగించుకోవచ్చు. ఫైబర్ వల్ల కేవలం శరీరంలో ఉన్న కొవ్వు మాత్రమే కాకుండా పొట్ట చుట్టూ ఉన్న కొవ్వు సైతం కరిగిపోతుంది. దీంతో సన్నగా నాజూగ్గా మారుతారు. అధిక బరువు సులభంగా తగ్గిపోతారు. రోజూ ఉదయం అల్పాహారంలో భాగంగా ఓట్స్‌ను తింటుండాలి. ఓట్స్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. కొవ్వు కరిగేలా చేస్తుంది. అలాగే షుగర్ ఉన్నవారికి ఓట్స్ ఎంతో మేలు చేస్తాయి. రోజూ వీటిని తింటుంటే డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది.

బ్రోకలీ, బ్రౌన్ రైస్..

శరీరంలోని కొవ్వును కరిగించడంలో బ్రోకలీ కూడా సహాయం చేస్తుంది. ఇందులో విటమిన్లు సి, కె, ఎ, బి6లతోపాటు ఫోలేట్, పొటాషియం తదితర పోషకాలు అధికంగా ఉంటాయి. రోజూ బ్రోకలీని ఒక కప్పు మోతాదులో ఉడకబెట్టి తింటున్నా ఫలితం ఉంటుంది. శరీరంలోని కొవ్వు త్వరగా కరిగిపోతుంది. అలాగే కొవ్వు కరిగి ఆరోగ్యంగా ఉండాలంటే బ్రౌన్ రైస్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇందులో ఉండే ఫైబర్ ఆకలిని నియంత్రిస్తుంది. ఆహారం తక్కువ తినేలా చేస్తుంది. మెటబాలిజంను పెంచుతుంది. దీంతో శరీరంలోని కొవ్వు కరుగుతుంది. రోజూ బ్రౌన్ రైస్‌ను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది.

బాదంపప్పు, గ్రీన్ టీ..

కొవ్వు కరిగేందుకు గాను పియర్స్ పండ్లు కూడా ఎంతో మేలు చేస్తాయి. ఈ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలోని కొవ్వు నిల్వలపై ప్రభావం చూపిస్తాయి. దీని వల్ల శరీరంలో కొవ్వు చేరదు. బరువు తగ్గుతారు. అలాగే ఈ పండ్లను తింటే రోగ నిరోధక శక్తి సైతం పెరుగుతుంది. క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు. ఇక కొవ్వును కరిగించి అధిక బరువును తగ్గించడంలో నిమ్మకాయలు కూడా పనిచేస్తాయి. రోజూ ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కొద్దిగా నిమ్మరసం, తేనె కలిపి ఉదయం పరగడుపునే తాగుతుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. శరీరంలోని కొవ్వు కరిగి అధిక బరువు తగ్గుతారు. రోజూ బాదంపప్పును గుప్పెడు తీసుకుని నీటిలో నానబెట్టి తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. బాదంపప్పు మనకు అనేక లాభాలను అందిస్తుంది. శరీరంలోని కొవ్వు కరిగేలా చేస్తుంది. ఇక ఇందుకు గాను మనం గ్రీన్ టీని కూడా రోజూ తాగవచ్చు. ఇది శరీరంలోని కొవ్వును గణనీయంగా తగ్గిస్తుంది. అధిక బరువు తగ్గేలా చేస్తుంది. ఇలా ఆయా ఆహారాలను రోజూ తీసుకుంటుంటే శరీరంలోని కొవ్వు ఇట్టే కరిగిపోతుంది. ఆరోగ్యంగా ఉంటారు.